




GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 102 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 బుధవారం 25 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్





# ఇరాన్-ఇజ్రాయిల్ మధ్యముగిసిన యుద్ధం

## -కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకారం-కీలక ప్రకటన చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**న్యూయార్క్,జూన్సమయజ్యోతి:** ఇరాన్-ఇజ్రాయెల్యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన జారీ చేశారు. యుద్ధం ముగిసిందంటూ ట్రంప్ పోస్ట్ పెట్టారు. కాల్పుల విరమణకు రెండు దేశాలు అంగీకరించాయని వెల్లడించారు. 24 గంటల్లో సీజ్ ఫైర్ అమలులోకి వస్తుందని చెప్పారు. 12 రోజుల యుద్ధానికి ఇది ముగింపు అని ప్రకటించారు. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్ పై అమెరికా నుంచి తీవ్రస్థాయి దాడులు చేసిన వెంటనే మరుసటి రోజు ఇజ్రాయెల్ ఆ దేశంపై ముప్పేట దాడులు చేయడంతో ఇరాన్ విలవిలలాడిపోయింది. ఇజ్రాయెల్ చేసిన ఎదురుదాడులను ఇరాన్ ప్రతిఘటించింది. అత్యంత వ్యూహాత్మకంగా ఇజ్రాయెల్ సోమవారం ఇరాన్ సైన్యం ఇరానియన్ రెవెల్యూషనరీ గార్డు (ఐఆర్జి) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది.





2లో

# వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం

- రైతులే మా ప్రథమ ప్రాధాన్యం
- రైతును రాజు చేయడమే మా లక్ష్యం
- 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ
- కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే
- బనకచర్లకు తలూపిందే కెసిఆర్...దీనిపై అసెంబ్లీలో చర్చకు రావాలి
- రైతునేస్తం సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపేరిత ప్రసంగం

**హైదరాబాద్,జూన్24(సమయజ్యోతి)**

:రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు.

- రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాం
- 9 రోజుల్లో 9వేలకోట్లు ఖాతాల్లో జమ
- రైతు భరోసా విజయోత్సవ సభలో డిప్యూటి సిఎం భట్టి



# దేశంలో గ్రీన్ రివల్యూషన్ ఘనత కాంగ్రెస్‌దే

**హైదరాబాద్,జూన్24(సమయజ్యోతి):**

దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లికించదగ్గ రోజు, ఈరోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పి రుజువు చేసుకున్నామని అన్నారు. 70 లక్షల మంది రైతులకు తొమ్మిది రోజుల్లో రూ. తొమ్మిది వేల కోట్లు వారి ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. సచివాలయం ముందు ఏర్పాటు చేసిన రైతు భరోసా విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన మహాను భావుడు రాజీవ్ గాంధీ అన్నారు. వ్యవసాయం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వ్యవసాయమని తెలిపారు. రైతులకు మద్దతు ధర ఇచ్చింది కాంగ్రెస్, రైతులకు నిధులు ఇవ్వాలని చెప్పింది కాంగ్రెస్.. దేశంలో గ్రీన్ రెవల్యూషన్ తెచ్చింది కాంగ్రెస్ అని చెప్పారు. రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని.. భూమి లేని నిరుపేద కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పామన్నారు. రైతులకోసం బీఆర్ఎస్ ఏమీ చేయలేదని.. రైతులకు ఇవ్వాల్సిన అన్నింటినీ బంద్ చేసిందని విమర్శించారు. రైతు బంధు పేరుతో అరకొర నిధులు వేశారని ఆరోపించారు. చెప్పిన మాట ప్రకారం తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని రైతులు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. 'సంక్షోభం నుంచి సంక్షేమం వైపు వెళ్తున్నాము. ఇతర రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. రాజీవ్ గాంధీ సూచనల మేరకు ముందుకు వెళ్తున్నాము. కొంతమంది కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు. 25 లక్షల మందికి రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు ఇతర పార్టీలకు లేదు. నాడు మన్మోహన్ సింగ్ చేశారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం చేసింది. అప్పటి ప్రభుత్వాలు నెలల తరబడి రైతుబంధు అన్నారు. పూర్తిగా కూడా చేయలేదు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా వేశాము. కష్టాలు, ఇబ్బందులు ఉన్నా నిధులు విడుదల చేశాం. పాత పథకాలు ఏవీ తీసివేయలేదు. గ్రామీణ తెలంగాణ మా గుండెల్లో ఉంటుంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా లక్ష కోట్లు రైతులకు ఖర్చు చేశాం. మాకు ప్రజలు ఐదు సంవత్సరాలు ప్రజలు సమయం ఇచ్చారు. మేము ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చి ప్రజల ముందుకు వెళతాం.' అని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు.

# దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

## విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ

**పుణె,జూన్24సమయజ్యోతి:** అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం బ్లాక్ బాక్స్‌ను అమెరికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని

మిగతా 2 లో



# రేవంత్‌రెడ్డిని చూసి కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు

## విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాం: తుమ్మల

**హైదరాబాద్,జూన్24(సమయజ్యోతి):**



సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. రేవంత్‌రెడ్డిలా వ్యవసాయంపై ఇంత సాహసోపేతమైన నిర్ణయం ఎవరూ తీసుకోలేదని అన్నారు. కొంతమంది బీఆర్ఎస్, బీజేపీ నేతలు రేవంత్‌రెడ్డిని చూసి కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రంలో ఉన్నవారు కూడా తమపై విమర్శలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రూ.2లక్షల్లోపు రుణం ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నామని.. అలాగే చేశామని గుర్తుచేశారు. రైతునేస్తం సభలో ఆయన మాట్లాడుతూ..తమను విమర్శించే హక్కు బీఆర్ఎస్, బీజేపీ నేతలకు లేదని చెప్పారు. బీజేపీ కూడా కేంద్రంలో రూ. 4లక్షలు రుణమాఫీ చేయాలని సవాల్ విసిరారు.

# కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

## తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంజ్ఞూలం-నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు-బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్-బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ



**హైదరాబాద్,జూన్24సమయజ్యోతి:** దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ

2లో.

మొదటి పేజీ తరువాయి

# దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

## విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ

రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు. అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్ప కూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తు న్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్స్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. 'అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది' అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనివ్వండి' అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలడం పెను విషాదం నింపింది. ఈ ఘటనలో 240 మంది ప్రయాణికులతో పాటు 270మంది ప్రాణాలు కోల్పోగా.. విమాన ప్రయాణికుల్లో ఒకే ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ క్రమంలో జూన్ 13న ఎయిరిండియా బోయింగ్ 787 -8 డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను అధికారులు ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ అనేది విమానంలో ఏం జరిగిందో అన్న సమాచారాన్ని రికార్డు చేసే ఓ చిన్న పరికరం. ఇది విమాన ప్రమాదాల దర్యాప్తులో దీన్ని డీకోడ్ చేయడం వల్ల విమాన ప్రమాదానికి కొన్ని క్షణాల ముందే ఏం జరిగిందో తెలుసుకొనేందుకు ఉపయోగపడుతుంది.

మొదటి పేజీ తరువాయి

# కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

## తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంఙ్మూలం

## నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు

## బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్

## బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ

నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాజకీయ పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. 'భాజపాను దెబ్బతీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. కానీ, కొద్ది మందిని మాత్రమే సాక్షులుగా పిలుస్తున్నారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారు. ఈ కేసులో అసలైన దోషులు తెలియాలంటే సీబీఐతో విచారణ చేయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడే అవకాశం ఉంది.

# గాంధీభవన్‌లో వాడీవేడిగా పిఎసి సమావేశం

## లోకల్ బాడీ ఎన్నికలపై ప్రధానంగా చర్చ

హైదరాబాద్,జూన్24(సమయజ్యోతి): గాంధీ భవన్ లో మంగళవారం పీఏసీ మీటింగ్ వాడీవేడిగా జరిగింది. తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్కతో పాటు మంత్రులు, పీసీసీ కార్యవర్గం పాల్గొన్న ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. ఈ మీటింగ్ లో ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ నిర్మాణంపై చర్చించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. బూత్ లెవెల్ నుంచి పార్టీ పటిష్టతకు పని చేయాలని.. అందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్ళాలనీ పీసీసీ కి సూచన చేసినట్లు తెలిపారు. ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై చర్చించామని అన్నారు. ఈ కాలాన్ని గో÷-డలెన్ పీరియడ్ గా పీఏసీ అభినందనలు తెలిపిందని చెప్పారు. పంట నష్ట పరిహారాన్ని గత ప్రభుత్వం పదేళ్ళు పట్టించుకోలేదని.. కానీ ప్రజా పాలనలో రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పథకాలు అమలు చేస్తున్నామని.. ఈ ప్రభుత్వ పథకాలు ఇంటింటికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా రెండింటిని సమంగా ముందుకు తీసుకెళు _న్నామని భట్టీ తెలిపారు. పీఏసీ మీటింగ్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన సన్నాహాలను తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ అడిగి తెలుసుకున్నారు. ఉప ఎన్నికపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవాల్సిందేనని ఆమె సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందర్నీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు బాధ్యతలు అప్పగించారు. జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ కు ఎవరిని నియమిస్తున్నారని అడిగిన ప్రశ్నకు.. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని సీఎం రేవంత్ చెప్పారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని ఆదేశించారు. పార్టీ నిర్ణయించి అభ్యర్థిని ప్రకటించే వరకు ఎవరూ కామెంట్స్ చేయొద్దని సూచించారు. పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ గా చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతుందని తెలిపారు. వీలైనంత త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహిద్దామని.. పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బాధ్యతలు మంత్రులు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు.

మొదటి పేజీ తరువాయి

# నిప్పులు పోసుకుంటున్నారు

గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఐదు నెలల వరకు కూడా రైతుబంధు వేయలేదని.. కానీ ఇప్పుడు తమ ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా తొమ్మిది రోజుల్లోనే రూ.9వేల కోట్ల రైతు భరోసా ఇచ్చామని ఉద్ఘాటించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేస్తామంటే కొందరు నేతలు నమ్మలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పాత పథకాలు కొనసాగిస్తూనే కొత్త పథకాలు తెస్తున్నామని వెల్లడించారు. ఏడాది కాలంలోనే రేవంత్ ప్రభుత్వం రైతుల కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులను మరువబోమని చెప్పారు. తమ ప్రభుత్వం ఇంకా చాలా పథకాలు తీసుకురాబోతుందని ఉద్ఘాటించారు. సంక్షేమ పథకాలు అమలు చేసిన తర్వాతనే తమకు ఓటు వేయమని అడుగుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. నిజంగానే ఈరోజు దేశ చరిత్రలో లిఖించదగిన రోజని తెలిపారు. తొమ్మిది రోజుల్లోనే రూ.9000 కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం దేశ చరిత్రలో ఇంతవరకు ఎక్కడ జరగలేదని చెప్పారు. 'వ్యవసాయం అంటే కాంగ్రెస్. వ్యవసాయం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులు కట్టిందే కాంగ్రెస్. రైతుల కోసం ఉచిత కరెంట్‌ని, గిట్టుబాటు ధరను తెచ్చిందే కాంగ్రెస్. హరిత విప్లవాన్ని తెచ్చిందే కాంగ్రెస్. ఏ రాజకీయ పార్టీ వ్యవసాయం, రైతుల గురించి ఆలోచించలేదు. రైతుల కోసం బీఆర్ఎస్ ఏమి చేయలేదు. అందరి ఖాతాల్లో రూ.9000 కోట్లు వేస్తామని చెప్పామని.. అలానే వేశాం అని పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం

రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంటల్లో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం.

శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷-దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ' అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా?ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్లు అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.

మొదటి పేజీ తరువాయి

# ఇరాన్-ఇజ్రాయిల్ మధ్యముగిసిన యుద్ధం

మరో వైపు ఇరాన్‌లోని అత్యంత కీలకమైన ఎవిన్ ప్రిజన్‌ను కూడా ధ్వంసం చేసింది. ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌పై ట్రూప్రామిస్ త్రీ పేరిట సైనిక చర్యకు దిగిందని సైనిక వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్ నగరాలు జెరూసలెం, హాఫియా, టెల్ అవీవ్‌పై ఇరాన్ దాడులకు పాల్పడింది. ఈ క్రమంలో ఇరాన్ ,ఇజ్రాయెల్ యుద్ధం ముగిసిందంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో మంగళవారం పోస్టు చేశారు. 'అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్‌లు పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి. మరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగియనుంది. తొలుత ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభించనుంది. అనంతరం ఇజ్రాయెల్ దాన్ని అనుసరించనుంది. దీంతో 12 రోజుల యుద్ధానికి ముగింపు కార్డు పడనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాల్సి ఉంటుంది. ప్రతిదీ సరిగ్గా జరుగుతుందనే భావిస్తున్నాను. ఇందు కోసం నేను రెండు దేశాలను అభినందించాలనుకుంటున్నాను. ఈ యుద్ధం ఏళ్ల తరబడి కొనసాగి ఉంటే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఇక ముందూ అలా జరగదు. ఇజ్రాయెల్, ఇరాన్‌తో సహా మధ్యప్రాచ్యం, ప్రపంచ దేశాలతోపాటు అమెరికాకు దేవుడి దయ ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో టెక్కీ

## పార్‌టైమ్ జాబ్ పేరుతో బురిడీం

## -రెండు లక్షలకు పైగా లాగేసిన కేటుగాళ్లు

తిరుపతి,జూన్24(సమయజ్యోతి): సైబర్ నేరగాళ్లు రోజురోజుకు రెచ్చిపోతున్నారు. పోలీసులు ప్రజల్లో అవగాహన పెంచుతూ అప్రమత్తం చేస్తున్నప్పటికీ సైబర్ నేరగాళ్ల వలకు చిక్కుతున్నవారి సంఖ్య పెరుగుతూనే ఉంది. తిరుపతిలో ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి సైబర్ నేరగాళ్ల వలలో పడి భారీగా సొమ్ము పోగొట్టుకున్నాడు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.

# ఇంటికి చేరే లోపు మృత్యు ఒడికి

## బొలెరో ఢీకొనడంతో మహిళ మృతి

హైదరాబాద్,జూన్24(సమయజ్యోతి): హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో దారుణం చోటు చేసుకుంది. దైవ దర్శనం కోసం వెళ్లి తిరిగి వస్తుండగా.. ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. నగరంలోని దబిపురకు చెందిన అమిత్ కరణ్-కృతిక దంపతులు కుటుంబసభ్యులతో కలిసి మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానీ మాత ఆలయానికి వెళ్లి ఆదివారం దర్శనం పూర్తి చేసుకున్నారు. మళ్లీ తిరిగి హైదరాబాద్‌కి వస్తుండగా.. సోమవారం కారు కూకట్‌పల్లిలో ఆగిపోయింది. వాహనం ఎంతకీ స్టార్ట్ కాకపోవడంతో కృతిక తన కుమారుడితో కలిసి కారు దిగింది. ఇంతలో వెనక నుంచి వచ్చిన బొలెరో వాహనం అతి వేగంగా వచ్చి ఆమెను బలంగా ఢీకొనడంతో ఆమె ఎగిరి కొంత దూరంలో పడింది. ఆమెను ఢీకొట్టిన వాహనం ఆగకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ ఘటనలో కృతికతో పాటు ఆమె కుమారుడికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిరువురిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ తల్లి మృతి చెందింది. బాలుడు చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన జరిగిన ప్రాంతంలోని సిసిటివి ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

# క్యాట్‌లో ఆమ్రపాలికి ఊరట

## తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు

న్యూఢిల్లీ,జూన్24(సమయజ్యోతి): క్యాట్‌లో ఐఏఎస్ అధికారి కాట్ర ఆమ్రపాలికి ఊరట దక్కింది. ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు ఇచ్చింది. తెలంగాణ నుంచి రిలీవై ఏపీ క్యాడర్‌లో చేరిన ఐఏఎస్ అధికారిణ కాటా ఆమ్రపాలికి కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ క్యాట్‌ఊరట లభించింది. ఆమెను తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో తెలంగాణలో పని చేసిన ఆమె.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం (డీఓపీటీ) ఉత్తర్వులతో నాలుగు నెలల క్రితం ఏపీకి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ తనను తెలంగాణకు కేటాయించాలని ఆమె క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను అనుమతించిన క్యాట్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆమె తిరిగి తెలంగాణకు వచ్చే అవకాశం ఉంది.

# పాస్‌పోర్టు సేవల్లో అరుదైన గుర్తింపు

## రీజినల్ పాస్‌పోర్టు ఆఫీస్‌కు అవార్డు

## ఉత్తమ సేవలకు గాను పోలీసులకు ప్రశంసలు

న్యూఢిల్లీ,జూన్24(సమయజ్యోతి): రాజధాని దిల్లీలో జరుగుతున్న ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారుల సమావేశం-2025లో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి అరుదైన గుర్తింపు దక్కింది. 2024-25 మధ్య కాలానికి గానూ ' సంస్కరణలు, ప్రజా సేవపట్ల నిబద్ధత' విభాగంలో హైదరాబాద్ ఆర్పీవో (రీజినల్ పాస్‌పోర్టు ఆఫీస్) అవార్డు సాధించింది. ఈ అవార్డును మంగళవారం నిర్వహించిన 13వ పాస్‌పోర్టు సేవా దివస్ కార్యక్రమంలో విదేశాంగశాఖ సహాయమంత్రి పవిత్ర ప్రదానం చేశారు. హైదరాబాద్ పాస్‌పోర్టు అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ ఈ అవార్డు అందుకున్నారు. అంతేకుండా పాస్‌ఫోర్టు వెరిఫికేషన్‌లో ఉత్తమ సేవలు అందించినందుకుగానూ తెలంగాణ పోలీసు విభాగాన్ని కూడా సత్కరించారు. తెలంగాణ పోలీస్ తరపున ఇంటెలిజెన్స్ డీజీ బత్తుల శివధర్‌రెడ్డి ఈ అవార్డు అందుకున్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించినందుకు గుర్తింపుగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలంగాణ పోలీసులకు 'సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్'ను ప్రదానం చేసింది. జూలై 24, 2024న న్యూఢిల్లీలో జరిగిన పాస్‌పోర్ట్ సేవా దివస్ కార్యక్రమంలో ఈ ప్రశంసా పత్రాన్ని తెలంగాణ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి స్వీకరించారు. విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెంటా హాజరై గుర్తింపు పత్రాన్ని అందించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 8,06,684 పాస్‌పోర్ట్ దరఖాస్తుల ధృవీకరణను తెలంగాణ పోలీసులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ధృవీకరణలు పూర్తిగా నిర్ణీత వ్యవధి 15 రోజులలోపు పూర్తయ్యాయి. వాస్తవానికి, తెలంగాణలో పాస్‌పోర్ట్ ధృవీకరణలకు తీసుకున్న సగటు సమయం 7 రోజులకు కూడా తగ్గిందనే ప్రశంసనీయమైన ఘనతను సాధించారు. ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి, ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి, తెలంగాణ పోలీసులు స్వయంగా అభివృద్ధి చేసిన 'సత్యాపన్', 'వెరిఫాస్ట్' సాఫ్ట్‌వేర్‌లు కీలక పాత్ర పోషించాయి. ఫేస్ రికగ్నిషన్, డేటా మ్యాచింగ్ టెక్నాలజీలతో కూడిన ఈ సిస్టమ్‌లు సీసీటీఎన్ఎస్, పాత పాస్‌పోర్ట్ దరఖాస్తు డేటా, ఇతర డేటాబేస్‌లతో సరిపోల్చడం ద్వారా దరఖాస్తుదారులకు ఏమైనా నేరచరిత్ర ఉంటే త్వరగా గుర్తించగలుగుతున్నాయి. 2014 నుంచి ఇప్పటి వరకు ఆరుసార్లు తెలంగాణ పోలీసుశాఖ ఈ విషయంలో ఉత్తమ ప్రదర్శన కలిగిన రాష్ట్రాల జాబితాలో స్థానం దక్కించుకోవడం గర్వకారణం. ఇది పబ్లిక్ సర్వీసు పట్ల పోలీసుశాఖ చూపిన నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ మేరకు, 2024-25లో తెలంగాణ పోలీసులకు లభించిన ఈ జాతీయ గుర్తింపుపై, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్ని యూనిట్ల అధికారులను, ప్రత్యేక బ్రాంచ్ అధికారులను, సంబంధిత సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. పౌరులకు వేగవంతమైన, పారదర్శకమైన, అవినీతి రహిత సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్రం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టి సారించింది.

# డ్రగ్స్‌తో లక్షలు సంపాదించాలన్న ఆశ

## పోలీసులకు దొరకి ఉన్న ఉద్యోగం పోగొట్టుకున్న టెక్కీ

హైదరాబాద్,జూన్24(సమయజ్యోతి): సాఫ్ట్వేర్ ఉద్యోగంతో వస్తున్న లక్షల జీతాలు సరిపోవంటూ డ్రగ్స్ అమ్మకాలకు దిగడంతో చేస్తున్న ఉద్యోగం ఊడింది. ఒకటికి రెండుసార్లు ఎక్సైజ్ సిబ్బందికి పట్టుబడి ఊచలు లెక్కించాల్సిన పరిస్థితి ఏర్పాడింది. ప్రకాశం జిల్లా దర్శి ప్రాంతానికి చెందిన వి. వెంకట జగదీశ్వర్ రెడ్డి (25) అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి రాజేంద్రనగర్ మండలం మైలార్ దేవులపల్లి ప్రాంతం మైఫిల్ హోటల్ సమీపంలో డ్రగ్స్ ను తీసుకు వెళ్తుండగా డీటీఎఫ్ సీఐ ప్రవీణ్ కుమార్ మంగళవారం తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. నిందితుడి వద్ద 23.3 ఎండీఎంఏ డ్రగ్స్, సెల్ ఫోన్, బైకును స్వాధీనం చేసుకున్నారు. బీటెక్ చదివి బెంగళూరులో కాట్నీ వెల్ అనే సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ అక్కడే డ్రగ్స్ కి అలవాటు పడ్డాడు.బెంగళూరుకు చెందిన సైఫ్ షరీఫ్ అనే వ్యక్తి వద్ద రూ. 1500 ఒక గ్రాము చొప్పున ఎండీఎంఏ డ్రగ్స్ ను కొనుగోలు చేసి హైదరాబాదులో రూ. ఐదు వేల నుంచి రూ. 8 వేల వరకు గ్రామ చొప్పున అమ్మకాలు జరుపుతున్నాడు. ఈ మధ్యనే ఎండీఎంఏ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతూ ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లి కండిషన్ బెయిల్ పై బయటకు వచ్చాడు. మళ్లీ డ్రగ్స్ తో మంగళవారం డీటీఎఫ్ శంషాబాద్ టీంకు పట్టుబడ్డాడు. డ్రగ్స్ అమ్మకాలతో మొదటగా ఉప్పల్లో పట్టుబడటంతో చేస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగం పోయింది. కేసు పూర్వపరాలను శంషాబాద్ ఏఎస్ అయినేని శ్రీనివాసరెడ్డి శంషాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో పోలీస్ వివరించారు.

# డ్రగ్స్ అమ్మినా, కొనుగోలు, రవాణా చేసిన కఠినంగా శిక్షిస్తాం

## ఈగల్ చీఫ్ ,ఐజీ రవికృష్ణ హెచ్చరిక

విజయవాడ,జూన్24(సమయజ్యోతి): డ్రగ్స్ అమ్మినా, కొనుగోలు, రవాణా చేసిన కఠినంగా శిక్షిస్తామని ఈగల్ చీఫ్ , ఐజీ రవికృష్ణ హెచ్చరించారు. ఏపీలో డ్రగ్స్‌కు చోటు లేదని స్పష్టం చేశారు. డ్రగ్స్ వెనుక ఎంతటి వారున్న ఎవరినీ వదిలిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం సిద్దార్థ మెడికల్ కళాశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఈగల్ చీఫ్, ఐజీ రవికృష్ణ, విజయవాడ డీసీపీ సరిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజీ రవికృష్ణ మీడియాతో మాట్లాడారు. గుంటూరులో జరిగే యాంటీ డ్రగ్స్ డే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటున్నారని తెలిపారు. ఈగల్ తరపున విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు, చట్టాలపై వారికి వివరించామని ఐజీ రవికృష్ణ చెప్పారు. డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈగల్ అడుగులు వేస్తోందని ఐజీ రవికృష్ణ ఉద్ఘాటించారు.

## రైతు భరోసా ద్వారా 1,24,292 మంది రైతులు రూ.145 కోట్ల లబ్ది

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా పథకం కింద రూ. 145 కోట్లకు పైగా డబ్బులు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్ వానాకాలం సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ రోజు వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 1,24,292 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.145,24,03,068= 00 డబ్బులు జమ అయ్యాయని పేర్కొన్నారు.



## గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన సదస్సు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ రజి అస్లాం అధ్యక్షతన గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. ఐసిడిఎస్, పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సై నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు మార్గాల వైపు పోకుండా ఉండాలని పలు సూచనలు చేశారు. ప్రిన్సిపల్ రజి అస్లాం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సయ్యద్ మజారుద్దీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి తదితరులు మాట్లాడారు. లెక్చరర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు సదస్సులో పాల్గొన్నారు.



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు జరిపారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిషన్ గౌడ్ ఇమ్రాన్ ఖాన్ మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ జావిద్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ విక్కీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీలు తేజ సన్నిత్ యాదవ్ గుండేటి మోహన్ రెడ్డి, కుందరపు శ్రీనివాస్, చాట్ల నరేష్ ఎస్సీ జనరల్ సెక్రెటరీ చిట్యాల శ్రీనివాస్ మజార్, మజీద్, అన్వర్, షేరు, ఇంతియాజ్, పద్మారావు, హరికృష్ణ, గోపు మహేష్, కుంట సంతోష్ గౌడ్, గంగాధర్, విద్యాసాగర్, గోపుశన్న, పురుషోత్తం దినేష్ కృష్ణంరాజు చిట్టాపూర్ ప్రవీణ్ గంగామల్లు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# డ్రగ్స్ తో నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో ఎస్పీ మహేష్ బి గీతే , సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. జిల్లాలో కొంతమంది వస్త్ర పరిశ్రమ కార్మికులు మద్యానికి బానిసై అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఇలా జరగకుండా స్థానిక కౌన్సిలర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య



అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులకు , యువతకు, ప్రజలకు, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. లిజాగ్రత్త!! మాదక ద్రవ్యాలు..మీ జీవితాన్ని నాశనం చేస్తాయి...డ్రగ్స్ కు నో చెప్పండిలి అనే పోస్టర్లు రిలీజ్ చేశారు. %×ాావీ ాాచీ× ఙ=ఖ+ ాాూాణ×జు=% అనే పోస్టర్ పై ఉన్న %ాు=% కోడ్ ని స్కాన్ చేసి అందరూ %× ాావీ ాాచీ× ఙ=ఖ+ ాాూా-ఙ×జు=%లి గా నమోదు చేసుకొని మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ఎస్పీ కోరారు. సమావేశంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఐఆర్ సిటిసి జ్యోతిర్లింగాల యాత్ర ప్రత్యేక రైలు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 05 నుండి జూలై 13 వరకు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్ సిటిసి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డిఎస్ జిపి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.ప్యాకేజీ వివరాలు : (ఐదు జ్యోతిర్లింగ యాత్ర %- ాజ్గదీ+%43): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ %-% ఓంకారేశ్వర్) %-% త్రయంబకేశ్వర్ - భీమశంకర్ %-% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 న ప్రారంభమ13 వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్, నాందేడ్, ముధ?డ్, మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701,9281495843,9281030750,9281030749 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు %షుషు.అతీష్షిశీబతీఅంఎ.ఞశీఎ% వెబ్సైట్ ని సంప్రదించాలని తెలిపారు.




# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో ఎరువులు, విత్తనాలు

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

## ఎరువులు, విత్తన పంపిణీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

నిజామాబాద్ బ్యూరో

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. డిచ్పల్లి మండల కేంద్రంలోని ఎరువులు, విత్తన విక్రయ కేంద్రమైన గ్రోమోర్ సెంటర్ ను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ ధర, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులకు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా ఎంత పరిమాణంలో ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయి, ఎన్ని రోజులకు ఒకసారి స్టాక్ వస్తోంది అని కలెక్టర్ ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ లో, ఈ-పాస్ నమోదు వివరాలలో తేడా ఉండకూడదని అన్నారు. కాగా, జిల్లాలో జూన్, జూలై నెలలకు సరిపడా ఎరువులు, విత్తనాల నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా



కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా కొరత నెలకొనకుండా రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని అన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, తహసీల్దార్ సతీష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి సుధా మాధురి తదితరులు ఉన్నారు.

సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# హమ్మయ్య యుద్ధం ముగిసింది !

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తెలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్‌-ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చిరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి.

# పరిశుభ్రంగా వుండే చేతులు ఆరోగ్యానికి సంకేతాలు



సమయజ్యోతి ప్రత్యేకం

అసలే వర్షాకాలం రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.వానికి తోడు జబ్బులు కూడా ప్రజలను వెంటాడుతూ వున్నాయి.చేతుల ద్వారా అనేక జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం అనేది ఒక మంచి అలవాటు. చేతులకు మొదట సబ్బు రాసుకుని. బాగా రుద్ది తరువాత నీటితో శుభ్రం చేసుకోవాలి ఎందుకంటే మన చేతిలో మన కంటికి కనిపించని సూక్ష్మ క్రిములు ఉంటాయి. చేతుల పరిశుభ్రత యొక్క ముఖ్య ఉద్దేశ్యం చేతుల మీద ఉన్న మట్టి, సూక్ష్మజీవులు మరియు బాక్టీరియాలను తొలగించడం.వానా కాలంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలి.చేతులను శుభ్రం చేసుకోవటం అంటే మనకు మనం వ్యాధి నిరోధక టీకాలను ఇచ్చుకుంటున్నట్లే. చేతుల ద్వారానే వ్యాధి కారక సూక్ష్మక్రిములు శరీరంలోనికి ప్రవేశిస్తాయి అనేది సత్యం. కనుక చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి.ఉదయం నుండి సాయంత్రం వరకు మన దినచర్యలో చాలా పనులు చేతుల ద్వారానే చేస్తుంటాము. అన్నం తినడం, ముక్కు చీదడం, పేడ తీయడం, పాలు పితకడం, పొలం పనులు చేయడం, మల విసర్జన తర్వాత కడుక్కోవడం ఇలా ఇంకా ఎన్నో పనులు చేస్తాం. ఇన్ని పనులు చేసేటప్పుడు ఆ పనికి సంబంధించిన మలినాలన్నీ చేతికి అంటుకుంటాయి. చేతులను నీటితో శుభ్రం చేసుకోకుండా నీళ్ళు త్రాగడానికో, తినడానికో వాడితే చేతికి అంటిన క్రిములన్నీ మన శరీరంలోనికి ప్రవేశిస్తాయి.అలాగే మల విసర్జన తరువాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోని వారు కూడా ఉన్నారు. కేవలం నీటితోనే చేతులను శుభ్రం చేస్తే సరిపోదు. మల విసర్జన తరువాత ఒక వేళ మనం సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోకపోతే ఆ క్రిములు మన శరీరంలోకి వ్యాపించి వ్యాధులను కలుగచేస్తాయి.చర్మం అనేది శరీరానికి ఒక అడ్డుగోడగా ఉంటూ క్రిములను శరీరంలోనికి రానివ్వకుండా అడ్డుకుంటుంది. చర్మం పై ఏవైన గాయాలు అయినప్పుడు బాక్టీరియ చర్మం లోపలికి ప్రవేశించడానికి, అలాగే చేతులు ద్వారా రోగాలు ఒకరి నుండి మరొకరికి వ్యాపించడానికి అవకాశం ఉంది. కాబట్టి చేతులను శుభ్రం చేసుకోవడం చాలా అవసరం.లిచేతులను ఎప్పుడు శుభ్రం చేసుకోవాలిపిల్లలతో సహా ప్రతి ఒక్కరూ మలాన్ని తాకిన తర్వాతఆహారాన్ని ముట్టుకునే ముందుఆహారం తినే ముందుపిల్లలకు ఆహారం తినిపించే ముందుఅనోగ్యంతో ఉన్న వారికి భోజనం పెట్టే ముందు మరియు మందులు ఇచ్చేముందుచర్మపు గాయలు తాకినపుడులిపచ్చి మాంసాన్ని తాకినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు మరియు ముక్కు చీదినప్పుడుపెంపుడు జంతువులను తాకినప్పుడు మరియు వాటిని కడిగినప్పుడుప్రయాణం చేసినపుడుచిన్నపిల్లలు బడి నుండి ఇంటికి వచ్చిన తరువాత చేసుకోవాలి.లిఎలా శుభ్రం చేసుకోవాలిచేతులను సబ్బు లేదా హాండ్ వాష్ రుద్దుకొని నీటితో శుభ్రంగా కడుక్కోవాలి.

చేతి గోళ్ళను ఎప్పటికప్పుడు కత్తిరించుకొని మట్టిచేరకుండా చూసుకోవాలి.ముందుగా చేతులని నీటితో తడుపుకోవాలి. ఇప్పుడు సబ్బు రుద్ది, ఒక అరచేతిని మరో అర చేతితో రుద్ది, చేతి వేళ్ళ మధ్య వేరే చేతి వేళ్ళు వేసి రుద్ది, 5 వేళ్ళ కొనలను కలిపి అరచేతితో రుద్ది, తరువాత చేతి వెనక మణికట్టు వరకు రుద్ది, వేళ్ళు దగ్గర చేసి అరచేయి పొత్తిలి చేసి చేతితో చుట్టురా శుభ్రపరచాలి. 20 సెకండ్ల వరకు 5 సార్లు రుద్ది చివరగా నీళ్ళతో కడగాలి.చేతులను శుభ్రం చేసుకోవడం వలన అనారోగ్యాన్ని కలిగించే క్రిములు మన శరీరం లోనికి ప్రవేశించకుండా ఉంటాయి.వ్యాధులు ఒకరి నుండి మరొకరికి వ్యాపించకుండా ఉంటాయి.భోజనం తయారు చేసేటప్పుడు చేతులను కడుక్కోవడం వలన భోజనంలోనికి క్రిములు చేరకుండా ఆపవచ్చు.భోజనం తినేముందు చేతులను శుభ్రం చేసుకోవడం వలన క్రిములు శరీరం లోనికి ప్రవేశించకుండా ఉంటాయి.నీళ్ళు, సబ్బు మరియు శానిటైజర్లను ఉపయోగించాలి. శానిటైజర్లను ఉపయోగించడం వలన బాక్టీరియా మరియు క్రిములను 60% వరకు తొలగించవచ్చు. అలాగే ఒకటి లేదా రెండు శానిటైజర్ చుక్కలను చేతుల పై వేసుకొని వేళ్ళ సందుల మధ్యన కూడా అంటుకొనేలా చూసుకోవాలి, తరువాత కొద్దిసేపు చేతులను ఆరబెట్టుకోవాలి. ఎక్కువగా సబ్బులను ఉపయోగించడం వలన చర్మం పొడిబారిపోతుంది. మనం రోజూ వాడే సబ్బులు చర్మంలో ఉండే సహజ నూనెలను గ్రహించడం వలన చర్మం పొడిగా మారి దురదలకు కారణమవుతుంది. కావున రసాయనాలు లేని సబ్బులను మాత్రమే చేతులను శుభ్రపరిచేందుకు ఉపయోగించుకోవాలి.సాంప్రదాయ శానిటైజర్లను ఉపయోగించి కూడా మన చేతుల నుండి క్రిములను తొలగించవచ్చు. అవి సున్ను పిండి, పసుపు, వేడినీళ్ళూ మరియు నిమ్మకాయ మిశ్రమం, కలబంద, తేయాకు, పొద్దుతిరుగుడు నూనెతో చేసిన శానిటైజర్లను ఉపయోగించి చేతులను శుభ్రంగా కడుక్కోవచ్చు.మనం చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోకపోతే క్రిములు మన శరీరంలోనికి చేరి వ్యాపించి వ్యాధులను కలుగచేస్తాయి. గోళ్ళు పెద్దవిగా ఉంటే గోళ్ళ కింది బాగాన మట్టి రూపంలో క్రిములు నిలువ ఉంటాయి. కాబట్టి గోళ్ళను ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి.పిల్లలు మట్టిలో ఆడుతారు కనుక తరచుగా చేతులను కడుక్కోవడం పిల్లలకు అలవాటు చేయాలి. అదే విధంగా పిల్లలకు తినడానికి ఏదైనా ఇచ్చేముందు పిల్లల చేతులు శుభ్రంగా ఉన్నాయో లేదో పరిశీలించాలి. మీ చేతులను సింక్ కింది బాగాన తగలకుండా చూసుకోవాలి ఎందుకంటే మీరు కడిగిన క్రిములు మరల తిరిగి మీ చేతులకు అంటుకునే అవకాశం ఉంటుంది. చేతులను బాగా కడిగిన తరువాత ఒక మెత్తటి పొడి బట్టతో మీ చేతులను తుడుచుకోవాలి.చేతుల శుభ్రత ద్వారా అనేక వ్యాధులను దూరం చేయవచ్చు.అందరం చేతులను శుభ్రంగా ఉంచుకోండి..రోగాలను నుండి ఉపశమనం పొందండి..

కామిడి సతీష్ రెడ్డి( బయాలజీ టీచర్)
ములుగు పల్లి ఉన్నత పాఠశాల
,జయశంకర్ భూపాలపల్లి జిల్లా
.9848445134.

# రియల్ మోసంలో వైకాపా నేత తనయుడు

### ఒంగోలులో ఎపి ఇన్‌ఫ్రాకాన్ నేత విజయ్ అరెస్ట్

### గాలింపుతో పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు

**ఒంగోలు,జూన్‌సమయజ్యోతి:**

రియల్ ఎస్టేట్ పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన విజయవాడ వైసీపీ నేత, మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు కుమారుడు లక్ష్మి విజయ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ స్కీంల పేరుతో విజయ్ చీటింగ్‌కు పాల్పడ్డాడు ఏపీ ఇన్ ఫ్రాన్ పేరుతో 22 రకాల ప్రాజెక్టుల పేర్లు చెప్పి కోట్ల రూపాయలు వరకు ప్రజల నుంచి వసూలు చేశాడు. అయితే పెట్టుబడి పెట్టిన వారికి ప్లాట్లు ఇవ్వకుండా మోసానికి పాల్పడ్డాడు. కాలం గడుస్తున్నప్పటికీ తమకు ప్లాట్లు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఎట్టకేలకు ఒంగోలులో లక్ష్మి విజయ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు.ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో దాదాపు 200 మంది బాధితులను లక్ష్మి విజయ్ కుమార్ మోసం చేసినట్లు తెలుస్తోంది. వెయ్యి కోట్లు టర్నోవర్ ఉన్న పెద్ద రియల్ ఎస్టేట్ సంస్థ అంటూ జోరుగా ప్రచారం చేశాడు. ఎత్తైన భవనాలు, ఆకర్షణీయ వెంచర్లను చూపి ప్రజలను ఆకర్షించే ప్రకటనలు చేశాడు. పథకాల పేరుతో దగా చేసిన వైనం బయటపడింది. అమ్మకాలు అద్భుతంగా ఉన్నాయంటూ మోసం చేసి ప్రజల నుంచి కోట్లలో వసూలు చేశాడు. విజయ్ కుమార్‌ను నమ్మి అద్భుతమైన ప్లాట్లు సొంతమవుతాయని భావించిన బాధితులు తమ దగ్గర ఉన్నదంతా పెట్టుబడిగా పెట్టేశారు. అయితే ఎన్ని రోజులైనా విజయ్ కుమార్ ప్లాట్లు ఇవ్వకపోవడంతో అతడిని నిలదీశారు. అడిగిన వారిని వాట్సప్ గ్రూపుల్లో తొలగించి, కార్యాలయానికి రాకుండా ఆంక్షలు విధించాడు విజయ్. స్కీమ్-1లో రూ.2 నెలవారి వడ్డీ, స్కీమ్-3లో రూ.3 వడ్డీ మూడు నెలలకు ఒకసారి చెల్లింపులు అంటూ చేతులెత్తేశాడు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ప్రభుత్వం కూడా స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి లక్ష్మి విజయ్‌ను అరెస్ట్ చేసేందుకు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే కేసు నమోదు అవడంతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకునే ప్రయత్నం చేశాడు. కానీ చివరకు ఒంగోలులో విజయ్ కుమార్‌ను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# పహల్గామ్ దాడిపై కొనసాగుతున్న ఎన్ఐ దర్యాప్తు

### ఉగ్రవాదుల ప్రవేశంపై కూపీ లాగుతున్న పోలీసులు

**న్యూఢిల్లీ,జూన్‌సమయజ్యోతి:**

పహల్గామ్ ఉగ్ర దాడిపై కేంద్ర సంస్థ ఎన్‌ఐఏ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇప్పటికే కీలక ఆధారాలను సేకరించింది. తాజాగా ఉగ్రవాదులు భారత్‌లోకి ఎలా ప్రవేశించారన్న దానిపై దర్యాప్తు చేపట్టగా అధికారులకు కీలక సమాచారం లభించింది. బాట్కోట్‌కు చెందిన పర్వైజ్ అహ్మద్ జోథర్, హిల్ పార్క్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథర్‌లను అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించారు. వీరిద్దరు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించినట్లుగా ఒప్పుకున్నారు. ఇక పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత.. ముగ్గురు ఉగ్రవాదులకు హిల్ పార్క్‌లోని ఒక గుడిసెలో ఉన్నట్లుగా తేలింది. ఈ ఉగ్రవాదులకు స్థానికులైన పర్వైజ్, బషీర్ ఆహారం, ఇతర వసతులు కల్పించినట్లుగా తేలింది. అంతేకాకుండా ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్ చేరవేసినట్లుగా గుర్తించారు. ఇక ముగ్గురు ఉగ్రవాదులు.. పాకిస్థాన్‌లోని అబోటాబాద్ నుంచి ముజఫరాబాద్ మీదుగా పూంజ్-రాజౌరికి చేరుకున్నట్లు అధికారులు గుర్తించారు. సరిహద్దు కారిడార్ ద్వారా భారత్‌లోకి ప్రవేశించి ఉంటారని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇక నిఘా వర్గాల దర్యాప్తు మేరకు.. ముగ్గురు ఉగ్రవాదులు కూడా అధిక శిక్షణ పొందినవారుగా కనిపెట్టారు. శిక్షణలో అధునాతన పోరాట పటిమలు కలిగిన వారిగా తేల్చారు. అంతేకాకుండా రహస్య కదలికలు, మనుగడ వ్యూహాలు కలిగి ఉన్నట్లుగా తేలింది. పహల్గామ్‌కు ముందు జమ్మూకాశ్మీర్‌లోని స్పిన్నర్ ప్రాంతంలో జరిగిన దాడులతో పాటు పలు దాడుల్లో ఈ ముగ్గురు ఉగ్రవాదులు పాల్గొని ఉండొచ్చని భావిస్తున్నారు. ఇక ఉగ్రవాదుల కదలికలు గురించి డిజిటల్ పాదముద్రలు, కమ్యూనికేషన్ మార్గాలను దర్యాప్తు సంస్థ విశ్లేషిస్తోంది. ప్రత్యేక కమ్యూనికేషన్ ఉపయోగించడం వల్ల ట్రాకింగ్ కష్టతరంగా మారింది. ప్రధానంగా స్థానికుల మద్దతుతోనే ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లుగా గుర్తించారు. ప్రస్తుతం స్థానికులు ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాదులు చెలరేగిపోయారు. 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. స్త్రీలను, పిల్లలను వదిలిపెట్టి భర్తలను చంపేశారు. పదుల కొద్ది గాయపడ్డారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. మొత్తానికి పాకిస్థాన్ కాళ్ల బేరానికి రావడంతో భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.

# ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం విజయవంతం చేయాలి

## రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, రాజన్న సిరిసిల్ల సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారువన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని.హ, ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు.పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గోన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని, గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, 6881 దరఖాస్తులను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించామని, 6500 దరఖాస్తులను ఆన్




లైన్ లో నమోదు చేసి 2500 దరఖాస్తులకు నోటీసులు జారీ చేశామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. పారిశుద్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. సిరిసిల్ల వైద్య కళాశాలకు సంబంధించి మెడికల్ కౌన్సిలింగ్ నిబంధనల ప్రకారం అవసరమైన వైద్యులు , స్టాఫ్ నియామకం పూర్తి చేసామని, స్థానికంగా ప్రస్తుతం ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వరరావు, డిఆర్డిఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం, డిసిఓ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికి “భూ భారతి” దరఖాస్తుల పరిష్కారం


## రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు

## ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం-కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

వచ్చే ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణా రావు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఆయన ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ ద్వారా అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ భాగస్వాములయ్యారు. వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. 2లక్షల 30 వేలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని సీ.ఎస్ అన్నారు. భారీ వర్షాలు కురియక ముందే ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ, సీనరేజీ ఛార్జీలను కూడా ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంతవరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. కాగా, పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 కింద రాష్ట్రానికి లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ప్రతి జిల్లా పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గొన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనేలా ప్రజాప్రతినిధులను ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నామని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే జిల్లాకు 19,490 ఇండ్లు కేటాయించగా, 15,834 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ ప్రొసీడింగ్స్ అందించామని, 7181 ఇళ్ల నిర్మాణాల గ్రౌండింగ్ జరిగిందని, ప్రస్తుతం వివిధ దశలలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తూ, లబ్ధిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అలాగే, జిల్లాలో 7075 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని సీఎస్ దృష్టికి తెచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# కస్తూర్బా లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**



కేజీబీవీ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పురస్కరించాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు అడ్మిషన్లు ఇవ్వాలని అన్నారు. అడ్మిషన్ లేనివారికి అడ్మిషన్స్ లేవా ప్రభుత్వం విరుద్ధంగా నడుపుతున్న అడ్మిషన్లను రద్దు చేయాలి అమరచింత మండల పరిధిలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్. ఎఫ్. ఐ ఆధ్వర్యంలో పామిరెడ్డి పల్లెలో కస్తూర్బా హాస్టల్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ఎఫ్. ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె. రాఘవ మాట్లాడుతూ అమరచింత మండలంలో పామిరెడ్డిపల్లె కేజీబీవీలో పాఠశాలలో 6 వ, తరగతి నుంచి ఇంటర్ వరకు వార్షిక ఆదాయం తక్కువ ఉన్నవారికి, తల్లిదండ్రులు లేని వారికి కేజీబీవీలో అడ్మిషన్లు చేసుకోవాలని అన్నారు. కాని అందుకు విరుద్ధంగా అడ్మిషన్లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. చాలా మంది పేరెంట్స్ కూడా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంఘం దృష్టికి కూడా తీసుకొని వచ్చరని అన్నారు. ఎస్ ఓ కనీసం పేరెంట్స్ వచ్చిన అడ్మిషన్స్ విషయంలో పట్టించుకోవడంలేదని అన్నారు. కేజీబీవీలో అనేక సమస్యలతో విద్యార్థులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే అమరచింత మండలం పామిరెడ్డిపల్లె లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు భాను ప్రకాష్, ప్రణయ్, ముజ్జు తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలి

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూన్ 24.**

మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు.నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన వారోత్సవాల భాగంగా పట్టణంలోని ఈద్గా ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ%ౌ%యువత మత్తుకు బానిసలు కాకుండా ఉన్నత చదువులు చదివి, దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సిడిపివోలు నాగమణి, సరిత, ఎసిఎంఓ శివాజీ, ప్రధానోపాధ్యాయులు తుకారాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల వేగవంతం, వనమహోత్సవం విజయవంతం చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి - రామకృష్ణారావు

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూన్ 24.**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వేగం పెంచాలని, వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సమక్షంలో జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వనమహోత్సవ కార్యక్రమంలో లక్ష్యంగా తీసుకున్న మొక్కల నాటింపునకు సిద్ధంగా ఉండాలని, భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని, టిబి నిర్మూలనకు టిబి ముక్త భారత్ లక్ష్యం సాధించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 69.55 లక్షల మొక్కల నాటే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించామని, గ్రామాల్లో ఖాళీ ప్రదేశాల్లో గుంతలు తవ్వించి మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. వానాకాలం దృష్ట్యా ఎరువుల కొరత లేకుండా మండల స్థాయిలో నిల్వలపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ పూర్తయిన వెంటనే గ్రౌండింగ్ చేసి, యాప్‌లో నమోదు చేయాలని అధికారులను సూచించారు. వర్షాకాల వ్యాధుల నివారణకు వైద్య బృందాలు, ఫాగింగ్, ఆయిల్ బాల్స్, గంభూషియా చేపల వాడకం, ఫ్రైడే డ్రైడే వంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు సిద్ధంగా ఉంచాలని, అధిక డెంగ్యూ కేసులు వచ్చిన ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. భూభారతి రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించామని, మిగిలిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి అవసరమైన నోటీసులు సిద్ధం చేయాలని సూచించారు. సి ఎం ఆర్ రైస్ వేగవంతంగా పూర్తి చేసేలా తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పీ సీఈవో గోవింద్, డీపీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ డీఆర్‌డీవో నాగవర్ధన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా విజయోత్సవాలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ముస్తాబాద్, బందనకల్, నామాపూర్ రైతు వేదికల్లో మంగళవారం ఎంపీడీవో బిర్ల బీరయ్య, మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు ఆధ్వర్యంలో రైతు భరోసా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం వద్ద నిర్వహించిన రైతు భరోసా విజయోత్సవ వేడుకలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాల్ రెడ్డి, విస్తరణ అధికారులు నరేష్, సౌమ్య, అఖిల, రేవతి, అనూష, మండల రైతులు పాల్గొన్నారు.



# సీఎం, పీసీసీ అధ్యక్షుడిని కలిసిన మానాల, కేశ వేణు

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను మంగళవారం నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నూడ చైర్మన్ కేశ వేణు మర్యాదపూర్వకంగా కలిశారు.



# రైతు భరోసా సంబురాలు

**సమయజ్యోతి న్యూస్ జూన్ 24 బజార్ హత్నూర్ బోథ్**

సోనాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు వేసిన సందర్భంగా రైతు సంబరాల్లో భాగంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతంగానికి ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమ మే ద్యేయంగా పని చేస్తున్నారని 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలు వారి అకౌంట్ లో డబ్బులు మంజురు చేసిన రేవంత్ రెడ్డికి మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, సీతక్క కి , నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ , సీనియర్ నాయకులు ,గాజుల పోతన్న, ఎ ఎం సి డైరెక్టర్, పాక్స్ డైరెక్టర్ పోశెట్టి, బీసీ సెల్ అధ్యక్షులు భోజన్న, రామయ్ రాము, విజయ్ భాస్కర్ రెడ్డి ,గంగారెడ్డి, కసిరె పోతన్న, హరి సింగ్, తుల అజయ్, %ష% సుధీర్, ముండే శ్రీధర్, సుదర్శన్, రైతులు రామారెడ్డి , ఆశన్న , తదితరులు పాల్గొన్నారు



# జింకల పార్కు స్థలం పునర్ పరిశీలన చేసిన తహసిల్దార్ శ్రీనివాస్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

మండలంలోని ముడుమాల్ గ్రామంలోని సర్వేనెంబర్ 192, 194 లలో జింకల పార్కు స్థలాన్ని మంగళవారం మండల తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ అమర్నాథ్ రెడ్డి, సర్వేర్ మరియు ఫారెస్ట్ సిబ్బంది స్థలాన్ని పునర్ పరిశీలించారు.



# డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించేందుకు నగరపాలక సంస్థ ద్వారా ప్రత్యేక చర్యలు

## - నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ జూన్ 24సమయజ్యోతి**

కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి, పారిశుధ్యంలో భాగంగా కమీషనర్ అధికారులతో కలిసి నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలో పర్యటించారు. పలు ప్రాంతాల్లో డంపింగ్ యార్డు కోసం స్థలాల అన్వేషణ చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. మొదటగా నగరంలోని జ్యోతిబా పూలే పార్కును సందర్శించి.. పారిశుధ్యం, పార్కు నిర్వహణను పరిశీలించారు. గ్రీనరి, మొక్కల సంరక్షణ చేపడుతూ... పార్కు నిర్వహణ సక్రమంగా చేయాలని నిర్వహాకులను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల చౌరస్తా, ఆదర్శనగర్ లో పారిశుధ్య పనులను పరిశీలించారు. పరిసరాల పై చెత్త వేసిన మెడికల్ షాపుకు జరిమాన విధించాలని ఆదేశించారు. అనంతరం డంపింగ్ యార్డు స్థల అన్వేషణ లో భాగంగా చింతకుంట, మల్కాపూర్ డంపింగ్ యార్డులను సందర్శించి పరిశీలించారు. డంపింగ్ యార్డుల స్థల వివరాలను అడిగి తెలుసుకొని అధికారులకు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగర ప్రజలకు డంపింగ్ యార్డు సమస్య పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. చింతకుంట, మల్కాపూర్ డంపింగ్ యార్డులను సర్వే చేయాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తి చేసి డంపింగ్ యార్డు విస్తీర్ణం వివరాలను అందించడంతో పాటు వాటి హద్దులను ఫిక్స్ చేయాలని కోరారు. అంతే కాకుండా నగర పారిశుధ్య పనుల పై అధికారులు సిబ్బంది ని ఆదేశించారు. నగర పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చెత్త కనబడకుండ అధికారులు సిబ్బంది చర్యలు తీస్కోవాలన్నారు. ఎక్కడైన చెత్త కనిపిస్తే సంబంధిత అధికారుల పై చర్యలు తప్పవన్నారు. చెత్త రోడ్లు, పరిసర ప్రాంతాల్లో వేయకుండ చూడాలని... ఎవరైన చెత్తను ఎక్కడ పడితే అక్కడ నేస్తే వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. ఎక్కడ చెత్త పడిన ఎప్పటికప్పుటు లిఫ్ట్ చేసి తరలించాలని కోరారు. ప్రతి స్వచ్ఛ్ ఆటోలు, ట్రాక్టర్లలో చెత్త వేరు చేయబడిన తర్వాతే డంపింగ్ యార్డుకు తరలివెల్లాలని అధికారులను కోరారు. నగర వ్యాప్తంగా సెగ్రిగేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా జరిగితేనే డంపింగ్ యార్డుకు చెత్త తగ్గుతుందని.... ఆ దిశగా తగిన చర్యలు తీస్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ తదితరులు పాల్గొన్నారు.





# ప్రధాని నరేంద్ర మోడీ "ఏక్ పెడ్ మా కే నామ్ " అనే మహా యజ్ఞాన్ని ప్రారంభించారు

### అమ్మకు గౌరవం కల్పిస్తూ మరోవైపు పర్యావరణ రక్షణకు పాటుపడాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ జూన్ 24సమయజ్యోతి**

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరు పైన ఒక చెట్టు) అనే మహా యజ్ఞాన్ని ప్రారంభించారని, ఈ మహా యజ్ఞం ప్రారంభించిన నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా 100 కోట్ల మొక్కలు నాటబడ్డాయని , అమ్మ పేరు పై చెట్టు పెంచడం మహత్తర కార్యక్రమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారతీయ జనతా రాష్ట్ర పార్టీ సూచన మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క అనే నినాదం , ప్రోగ్రాంలో భాగంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాజా మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని రామచంద్రపూర్ కాలనీలో స్థానిక మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని , ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ ఓవైపు అమ్మకు గౌరవం కల్పిస్తూనే , మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా తల్లి లాంటి ప్రకృతిని కాపాడుకున్న వారిమవుతామని వివరించారు. ఈ సృష్టిలో మనుషులే కాకుండా సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందకరంగా ఆరోగ్యంగా కొనసాగాలంటే కచ్చితంగా స్వచ్ఛమైన గాలి , నీరు ఉండాలని తెలిపారు. గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలని, తద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని చక్కని కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధాని మోదీ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రజలకు పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు , రాష్ట్ర పార్టీ సూచన మేరకు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఈ సునీల్ రావు, ప్రోగ్రాం కన్వీనర్ దూలం కల్యాణ్ , బండ సుమ , దేశ శిల్పా, గాయత్రి, ప్రేమలత, చంద్రకళ ,తేజశ్రీ, కొత్తపల్లి అరుణ, కొత్త మహేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్ తిప్పారపు శ్రీనివాస్ , బొడ్ల శ్రవణ్, విమల్, రమేష్, పాక ప్రసాద్, దామసాయి, సంతోష్, మహేష్ తదితరులతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

### -9రోజుల్లో 9 వేల కోట్లు రైతు ఖాతాలో జమ-సన్నధాన్యం రైతులకు క్వింటాకు 500 చొప్పన బోనస్

### -రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం-డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,జూన్24సమయజ్యోతి:**

కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం.. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా మూలంగా రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1.49 కోట్ల ఎకరాలకు 69.70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 9 వేల కోట్లు వేశామని చెప్పారు. సన్నధాన్యం సాగు చేస్తున్న రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ రూపంలో ఈరోజు వరకు 1,199 కోట్ల రూపాయలు రైతులకు ప్రజా ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. రైతన్నకు ఊహించని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు రైతు బీమా పథకాన్ని అమలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం కింద 42.16 లక్షల మంది రైతులకు భీమా అందించామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 3వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడాతూ.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తున్నాం. దీంతో 94లక్షల కుటుంబాలు లబ్ది పొందు తున్నాయి. రూ.6వేల కోట్ల విలువైన 189 కోట్లు ఉచిత బస్సు టికెట్లు ఇచ్చాం. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నాం. 93.7లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలకు రూ. 95,351 కోట్లు ఖర్చు చేస్తున్నాం అని చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని.. మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయనున్నామని స్పష్టం చేశారు. 'నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి పాఠశాల 25 ఎకరాల్లో.. 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం. మొదటి



సంవత్సరం 58 పాఠశాలలు నిర్మించేందుకు 11,600 కోట్లు కేటాయించాంరాష్ట్రంలోని 3.10 కోట్ల మంది పేదలకు ఉగాది నుంచి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. సన్న బియ్యం కోసం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుంది. రాష్ట్రంలోని సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఇందుకుగాను తాజా బ్జడెట్లో 23,373 కోట్లు కేటాయించాం.' అని భట్టి వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన శిశుమందిర్ విద్యార్థులు

**కరీంనగర్ జూన్ 24సమయజ్యోతి**

శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్, కరినగర్ విద్యార్థులు కిక్‌బాక్సింగ్ టోర్నమెంట్‌లో విశేష ప్రతిభ కనబరిచారు. తాజాగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. భవానీ 2 బంగారు పతకాలు, 1 రజత పతకం, అధిరాజ్ 1 బంగారు పతకం, అఖిల 1 బంగారు పతకం సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజమౌళి గారు తెలిపారు. వీరందరూ ఈ నెల 28 %ఽ% 29 వ తేదీలలో మహబూబ్ నగర్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల కృషి, పట్టుదల వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని, రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి ఇతర కమిటీ సభ్యులు తెలిపారు.



# రేపటి నుండి వారాహి నవరాత్రులు

## జూన్ 26 గురువారం నుండి జూలై 4 శుక్రవారం వరకు

**తెలంగాణ జూన్24సమయజ్యోతి:**

ఆషాడ శుద్ధ పాడ్యమి నుంచి ఆషాడ శుద్ధ నవమి వరకు రాత్రి సమయంలో వారాహి అమ్మవారిని పూజిస్తారు. వీటిని గుప్త నవరాత్రులు అంటారు. నాలుగు ముఖ్యమైన నవరాత్రుల్లో ఆషాడ మాసంలో వచ్చే వారాహి నవరాత్రి ఒకటి. మన పురాణాల ప్రకారం శక్తికి ఉన్న ఏడు ప్రతి రూపాలే సప్తమాతృకలు. వీరే బ్రాహ్మి, మహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి. కొన్ని నమ్మకాల ప్రకారం ఎనిమిదో మాతృకగా నారసింహినీ మరికొన్ని సంప్రదాయాలలో తొమ్మిదవ మాతృకగా వినాయకిని ఆరాధిస్తున్నారు. దుష్ట శిక్షణ కోసము భక్తులకు కాచేందుకు ఈ సప్త మాతృకలు సిద్ధంగా ఉంటారు వీరిలో ఒకరైన వారాహి విశేషాలు.

### వరాహుని స్త్రీతత్వం

పూర్వం హిరణ్యాక్షుడనే రాక్షసుని సంహరించి, భూలోకాన్ని ఉద్ధరించిన విష్ణువు అవతారమే వరాహమూర్తి. ఆ వరాహమూర్తికి ఉన్న స్త్రీతత్వమే వారాహి అంటారు. దేవీ భాగవతం, మార్కండేయ పురాణం, వరాహపురాణం వంటి పురాణాలలో ఈమె ప్రసక్తి కనిపిస్తుంది. ఆయా పురాణాలలో అంధకాసురుడు, రక్తబీజుడు, శంభనిశంభులు వంటి రాక్షసులను సంహరించడంలో ఆమె పాత్ర సుస్పష్టంగా కనిపిస్తుంది.

### రూప విశిష్టత

వారాహి రూపం ఇంచుమించు వరాహమూర్తినే పోలి ఉంటుంది. ఈమె శరీర ఛాయను నల్లని మేఘవర్ణంలో ఉన్నట్లు పేర్కొంటారు. సాధారణంగా ఈ తల్లి వరాహముఖంతో, ఎనిమిది చేతులతో కనిపిస్తుంది. అభయ వరద హస్తాలతో శంఖము, పాశము, హలము వంటి ఆయుధాలతో దర్శనమిస్తుంది. గుర్రము, సింహము, పాము, దున్నపోతు వంటి వివిధ వాహనాల మీద ఈ తల్లి సంచరిస్తుంది.

### ఆరాధన విధానము

తాంత్రికులకు ఇష్టమైన దేవత వారాహిమాత. అందుకే ఈమెను రాత్రి వేళల్లో పూజించడం కద్దు. వారాహిమాత ముఖ్యదేవతగా ప్రతిష్ఠించిన కొన్ని ఆలయాలలో దర్శనం సైతం రాత్రి వేళల్లోనో, తెల్లవారుజామునో మాత్రమే ఉంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈమె ఆలయాలు ఉన్నప్పటికీ చౌరాసి (ఒడిశా), వారణాసి, మైలాపూర్లలో ఉన్న ఈమె ఆలయాలకు ప్రాధాన్యత ఎక్కువ.

### శక్తి రూపాల్లో ఒకరు వారాహి

అమ్మవారి శక్తి రూపాల్లో వారాహి దేవి ఒకరు. ఈమెను సప్త మాతృకలలో ఒకరిగా దశమహావిద్యల్లో ఒకరిగా పూజిస్తారు. ఈమె వరాహ(పంది) ముఖం కలిగి ఉంటుంది. ఈమెను లక్ష్మీదేవి స్వరూపంగా కూడా పూజలు అందిస్తారు. వరాహస్వామి అర్ధాంగి అయిన వారాహిని నేపాల్ లో బారాహి అని పిలుస్తారు. ముఖ్యంగా ఈ అమ్మవారిని తాంత్రిక పద్ధతుల్లో పూజిస్తారు. దేవీ మహాత్మ్యంలో ఉన్న శుంభనిశుంభ వధ కథ ప్రకారం దేవుళ్ళ శరీరాల నుంచి వారి స్త్రీ రూపశక్తులు ఉద్భవిస్తాయి. శివుడి నుంచి శివాని, విష్ణువు నుంచి వైష్ణవి, బ్రహ్మ నుంచి బ్రహ్మణి ఇలా వరాహస్వామి నుంచి వారాహి ఉద్భవించింది. రక్తబీజుడిని చంపడం కోసం దుర్గాదేవి సప్త మాతృకలతో కలిసి పోరాడుతుంది. ఎరుపు వర్ణం చర్మంతో గేదెవాహనంగా చేతులలో ఖడ్గం, డాలు, అంకుశం ధరించి ఉంటుంది వారాహి. దేవి మహాత్మ్యంలోని తర్వాత జరిగిన కథ ప్రకారం రక్త బీజుడనే రాక్షసుడిని సంహారం కోసం దుర్గాదేవి తన దేహం నుంచి మాతృకలను సృష్టిస్తుంది. అలా పుట్టుకొచ్చిన మాతృకలతో రాక్షసుడిని, అతడి సేనను సంహరిస్తుంది. వామన పురాణం ప్రకారం మాతృకలు అమ్మవారి రూపమైన చండిక నుండి ఉద్భవిస్తారు. వీపు భాగం నుంచి వారాహి ఉద్భవించింది. మార్కండేయ పురాణం ప్రకారం వారాహి వరాలనిచ్చే తల్లి, వివిధ దిక్కులను మాతృకలు కాస్తారు అని చెప్పే స్తోత్రములో ఈమె కాచేది ఉత్తర దిక్కును. మత్స్య పురాణం ప్రకారం ఈమె జననం భిన్నంగా ఉంది. ఈ పురాణం ప్రకారం ఈమె అందగాసురుడు అనే రాక్షసుడిని సంహరించేందుకు సహాయం కోసం శివుడు సృష్టించిన శక్తిగా చెబుతారు.



### సైన్యాధ్యక్షురాలు

లలితా దేవికి సైన్యాధిపతిగా వారాహి దేవిని వర్ణిస్తారు. అందుకే ఈమె ప్రస్తావన లలితా సహస్రనామంలో కూడా కనిపిస్తుంది. ఆ లలితాదేవి తరపున పోరాడేందుకే కాదు, భక్తులకు అండగా ఉండేందుకు కూడా ఒక గొప్ప యోధురాలిగా నిలుస్తుంది వారాహి. ఈమెను ఆరాధిస్తే జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ తొలగిపోతాయని, శత్రుభయం ఉండదని, జ్ఞానం సిద్ధిస్తుందని, కుండలినీ శక్తి జాగృతం అవుతుందని, తరతరాలుగా నిలిచిన ఉన్న నమ్మకం. వారాహి దేవి పేరు ఉన్న మూలమంత్రాలను, అష్టోత్తరాలను పటిస్తే సకల జయాలూ సిద్ధిస్తాయి అన్నది భక్తులకు అనుభవం అయ్యే విషయం. వామాచారం పాటించే భక్తులు రాత్రిపూట తాంత్రిక పద్ధతులలో వారాహిని పూజిస్తారు. ప్రతి మనిషిలోనూ వారాహి శక్తి నాభి ప్రాంతంలో ఉంటూ మణిపూర, స్వాధిష్ఠాన, మూలాధార చక్రాలను ప్రభావితం చేస్తుంది.

# ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సును విజయవంతం చేయాలి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ జూన్ 24 సమయజ్యోతి**

బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున నిర్వహించనున్న ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సును విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం రోజున కరీంనగర్ లో బీజేపీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 25, 1975 అర్ధరాత్రి దేశంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి , ఎమర్జెన్సీ విధించిందని తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీ రోజులు ఆ చీకటి రోజులని, అలాంటి ఎమర్జెన్సీకి 50 ఏళ్లు గడిచిన సందర్భంగా కరీంనగర్ బిజెపి ఆధ్వర్యంలో బుధవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఈఎన్ గార్డెన్లో సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి, ప్రధాన వక్తగా మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హాజరవుతారని తెలిపారు. బిజెపి శ్రేణులందరూ ఇట్టి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నబోయిన ఓదెలు , మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి, కళ్లెం వాసుదేవ రెడ్డి, వైదరామానుజం దండు కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, వంగల పవన్, బండ రమణారెడ్డి , దూలం కళ్యాణ్, రాజు, శ్రీనివాస్, తణుకు సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

## -రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ-భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు

## -అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష-పటిష్టాంగా ఏర్పాట్లు చేయాల మంత్రి పొన్నం సూచన





**హైదరాబాద్,జూన్‌సమయజ్యోతి:** చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యంత వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరఫున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసి పోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి, ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తలసాని, జిల్లా కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు.

# టీనేజ్ లవ్‌లో కూతురు

## మందలించినందుకు తల్లినే కాటికి పంపిన బాలిక

## ప్రియుడితో కలసి తల్లిని లేపేసిన టెన్త్ విద్యార్థిని

## మృతురాలు వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలుగా గుర్తింపు

**హైదరాబాద్,జూన్‌సమయజ్యోతి:** హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. సొంత కూతురే తల్లిని హత్య చేయించింది. అర్ధరాత్రి ఈ హత్య జరిగింది. హైదరాబాద్ శివారులోని జీడిమెట్లలో జరిగిన తల్లి హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓ పదో తరగతి చదువుతున్న బాలిక, ఆమె ప్రేమికుడు శివ, అతని తమ్ముడు కలిసి దారుణంగా తల్లి అంజలిని హత్య చేసిన ఘటన ఒక్కసారికి నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రేమకు అడ్డు చెప్పిందనే కారణంతో కన్నతల్లిని పదో తరగతి చదివే కుమార్తె ప్రియుడితో కలిసి హతమార్చింది. మృతురాలు అంజలి.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలు కావడం గమనార్హం. పోలీసుల కథనం ప్రకారం.. విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు. అతడితో ప్రేమాయణం సాగించిన బాలిక ఇంటి నుంచి వెళ్లి పోయింది. తన కుమార్తె కనిపించడం లేదని తల్లి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో గత రాత్రి ప్రియుడితో కలిసి బాలిక ఇంటికి వచ్చింది. నిద్రిస్తున్న తల్లి అంజమ్మ గొంతు నులిమి, కర్రతో తలపై కొట్టి చంపినట్టు సమాచారం. ప్రియుడు, అతడి తమ్ముడితో కలిసి బాలిక ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలికను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం. అయితే.. ఈ దారుణ ఘటనపై నిందితురాలు తేజ శ్రీ చెల్లి ప్రియచెప్పిన వివరాల మేరకు ..ట్యూషన్ నుంచి వస్తున్న నన్ను మా అక్క గల్లీ లోనే ఆపిందని, అమ్మ ఒక ఐటమ్‌ను తీసుకుని రమ్మంది. పదా వెళ్దాం అని తీసుకెళ్లిందని తెలిపింది. 20 నిమిషాల తర్వాత అక్కా నేను ఇంటికి చేరుకున్నామని, అప్పటికే కిచెన్ లో అమ్మ స్పృహ లేకుండా పడి ఉందని పేర్కొంది. అమ్మను నేను చూసుకుంటా.. నువ్వు బయటకు వెళ్ళి మీ ఫ్రెండ్ ఎవరినైనా తీసుకుని రా.. గల్లీలో ఆంటీ వాళ్లకు ఎవరికీ చెప్పకు అని చెప్పిందని వెల్లడించింది. అంతేకాకుండా.. మా అమ్మ ఇంకా చనిపోలేదు అని తెలుసుకున్న అక్క.. మళ్ళీ శివకి కాల్ చేసిందని, అమ్మ ఇంకా చనిపోలేదు. కాళ్లు చేతులు ఆడిస్తోంది అని చెప్పింది. మళ్ళీ శివ, యశ్వంత్ వచ్చారు. సుత్తితో అమ్మ తలపై కొట్టారు.. చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత వెళ్ళిపోయారు.. నేను అప్పుడే వచ్చాను. చూసే సరికి అమ్మ రక్తపుమడుగులో పడి ఉంది.. వెళ్ళి చేతులు రుద్దాను.. లేపే ప్రయత్నం చేశాను. కానీ అక్క మాత్రం దగ్గరికి కూడా రాలేదు. అమ్మ చనిపోయింది లేపి వేస్ట్ అన్నదని ప్రియ వెల్లడించింది.


# అక్రమాస్తుల కేసులో శ్రీధర్ విచారణ

## భారీగా ఆస్తులు గుర్తించిన ఏసిబి అధికారులు

**హైదరాబాద్,జూన్‌సమయజ్యోతి:** అక్రమాస్తుల కేసులో ఐదో రోజు మంగళవారం నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ ను కస్టడీలోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారించారు. మంగళవారంతో ఆయన కస్టడీ ముగియనుంది. కోర్టు అనుమతితో మరోసారి శ్రీధర్‌ను కస్టడీకి తీసుకునే ఆలోచనలో ఏసీబీ అధికారులు అన్నారు. ఇంత వరకు జరిగిన విచారణలో శ్రీధర్ అక్రమంగా సంపాదించిన డబ్బును రియల్ ఎస్టేట్‌లో పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ బ్యాంకు లాకర్లలో భారీగా ఆస్తి పత్రాలు, బంగారం స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లలో స్వాధీనం చేసుకున్న ఆస్తులు విలువ సుమారు రూ. 5 కోట్లు పైనే ఉంటుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో 6, 7, 8 పనులు పర్యవేక్షించిన నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ అక్రమాస్తుల చిట్టా అంతకంతకు పెరుగుతోంది. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే రూ. వందల కోట్ల విలువైన ఆస్తుల్ని గుర్తించిన అధికారులు.. కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని విచారిస్తున్న క్రమంలో మరికొన్ని ఆస్తుల్ని కనుగొన్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న శ్రీధర్‌ను కోర్టు అనుమతితో ఏసీబీ అధికారులు ఐదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. సోమవారం అతని బ్యాంకు లాకర్లను తెరిచారు. వాటిలో దొరికిన స్థిరాస్తుల పత్రాలు, బంగారం విలువ రూ.5 కోట్లపైనే ఉంటుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి సంబంధించి అరెస్టయిన మిగతా వారు కూడా అక్రమంగా సంపాదించిన సొమ్మును రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులుగా పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ కస్టడీ గడువు మంగళవారంతో ముగియనుంది. ఈ క్రమంలో కోర్టు అనుమతితో అతన్ని మరోసారి కస్టడీకి తీసుకుని ప్రశ్నించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారంటూ కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈగా పనిచేసిన శ్రీధర్‌పై ఏసీబీ అధికారులు ఈ నెల 11న కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అధికారుల సోదాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు గుర్తించారు. వాటి విలువ మార్కెట్ లెక్కల ప్రకారం రూ. 150 కోట్ల మేర ఉంటుందని అంచనా. శ్రీధర్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించిన అధికారులు తదుపరి దర్యాప్తులో భాగంగా న్యాయస్థానం అనుమతితో తమ కస్టడీలోకి తీసుకుని ఈనెల 20వ తేదీ నుంచి విచారిస్తున్నారు. దీనిలో భాగంగా ఎస్‌బీఐలో శ్రీధర్ పేరు మీద ఉన్న లాకర్‌ను ఆయన సమక్షంలోనే అధికారులు తెరిచారు. ఇందులో పెద్దఎత్తున ఆస్తిపత్రాలు, బంగారు ఆభరణాలు గుర్తించారు. వాటికి పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో చివరి రోజైన మంగళవారం మరికొన్ని లాకర్లు కూడా తెరిచే అవకాశం ఉంది.

# ట్రంప్ ప్రకటనపై సానుకూలత

## యుద్ధాన్ని ఆపేస్తున్నట్లు ఇరాన్ అంగీకారం



**టెహ్రాన్,జూన్‌సమయజ్యోతి:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు క్షణక్షణానికో మలుపు తిరుగుతున్నాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఇంకా ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇరాన్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్లు అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు టెహ్రాన్ అధికారిక మీడియా వెల్లడించింది. అటు ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. 'కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దయచేసి దాన్ని ఉల్లంఘించొద్దు' అని అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ ఎలా జరగనుందనే దాన్ని కూడా ఆయన అందులో వివరించారు. 'ఇప్పటినుంచి దాదాపు ఆరు గంటల తర్వాత ఇరాన్–ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులు పూర్తి చేసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. తొలుత అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణను మొదలు పెట్టాల్సిఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఇజ్రాయెల్ కాల్పుల విరమణను మొదలుపెడుతుంది. అలా 12 గంటలు ముగిసిన తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారిక ముగింపు లభిస్తుంది. ఈ ఒప్పందం అమల్లో ఉన్న వేళ పరస్పరం శాంతియుతంగా, గౌరవ ప్రదంగా వ్యవహరించాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. అన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. ఇక్కడి నుంచి 12 గంటల తర్వాత ఇజ్రాయెల్ కూడా దీన్ని పాటించాల్సి ఉంటుంది. అయితే, తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ (ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. అయితే, కాల్పుల విరమణను ప్రకటించడానికి చివరి నిమిషం వరకు టెహ్రాన్ దాడులకు పాల్పడింది. పలు దఫాలుగా ఇజ్రాయెల్ పైకి క్షిపణులు ప్రయోగించింది. దీని కారణంగా బీర్‌షెబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా.. పలువురు గాయపడినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత ఇరాన్ చేసిన ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తామూ ఆపేస్తామని టెహ్రాన్ విదేశాంగ మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత కాసేపటికే.. టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా తమ సాయుధ దళాలు చివరివరకు శక్తిమం తమైన పోరాటం కొనసాగించాయని చెబుతూ.. కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు.

# విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

## లెక్కల మాస్టార్‌పై ఫోక్సో కేసు నమోదు

## విధుల నుంచి తొలగించిన ప్రభుత్వం

**సిమ్లా,జూన్‌సమయజ్యోతి:** 24మంది విద్యార్థినులను వేధించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. ఆ ఉపాధ్యాయుడుని విధుల నుండి తొలగించడంతో పాటు మూడు రోజుల పాటు కస్టడీ విధించినట్లు వెల్లడించారు. హిమాచల్ ప్రదేశ్‌లో సిర్మౌర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో నిందితుడు గణితశాస్త్రం బోధిస్తున్నాడు. 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయుని వేధింపుల గురించి పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు తమను అనుచితంగా తాకాడని 24 మంది విద్యార్థులు ప్రిన్సిపల్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులను ఒక సమావేశానికి పిలిపించారు. వారిలో చాలామందికి తమ పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి తెలియదని తేలింది. అనంతరం పాఠశాల అధికారులు ఈ ఫిర్యాదును పాఠశాల లైంగిక వేధింపుల నిరోధక కమిటీకి పంపారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా మూడు రోజుల కస్టడీ విధించినట్లు తెలిపారు. విద్యాశాఖ సైతం వెంటనే స్పందించిందని, నిందితుడుని తక్షణమే సస్పెండ్ చేసిందని అధికారులు తెలిపారు. 'తీవ్రమైన,సున్నితమైన సమస్య'గా పేర్కొంటూ పాఠశాల డైరెక్టర్.. ఈ ఘటనపై వెంటనే విచారణ జరపాలని డిప్యూటీ డైరెక్టర్‌ను ఆదేశించారు.

# కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

## -ఏపి సిఎం తీరు నమ్మదగినదిగా లేదు-బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,జూన్24సమయజ్యోతి:** గోదావరి,కృష్ణ జలాల వినియోగానికి సంబంధించిన అంశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. నీటి వాటా విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణకు నష్టం చేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉన్నా, కేబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ దోచుకున్న తీరును గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అదే పరిస్థితి గోదావరి జలాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక్కటై గోదావరి జలాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ నేతలూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని, కేంద్రంలో మంత్రి స్థాయిలో ఉన్న వారు కూడా వాస్తవ పరిణామాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. గోదావరి–కావేరీ లింక్ అంశాన్ని గొడవగా మార్చి, తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన జగదీష్ రెడ్డి, అపెక్స్ కమిటీ సమావేశం కోసమే ప్రయత్నించాలే తప్ప, చంద్రబాబుతో ప్రత్యక్ష సమావేశం అనే ఆలోచనే తప్పు అని అన్నారు. చంద్రబాబుతో చర్చలకు వెళ్లడం అంటే దాసోహంగా మారిపోయినట్టేనని, తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ విషయంలో గట్టిగా స్పందించాలంటూ డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన సూచనలతో ఇప్పటి పరిస్థితులను పోల్చుతూ, అప్పట్లో కేసీఆర్ సముద్రంలో వృథాగా పోతున్న నీటిని రెండు రాష్ట్రాలు కలిసి ఎలా వినియోగించుకోవాలో ఆలోచించాలని లేఖ రాశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం పూర్తిగా వక్రదిశలోనిదని, ఆయన లక్ష్యం తెలంగాణ ప్రజల హక్కులను పక్కదారి పట్టించడమేనన్నారు. రైతుల సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేస్తున్న సంబరాలపై కూడా జగదీష్ రెడ్డి కఠినంగా స్పందించారు. 'రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినందుకా సంబరాలు? రైతు భరోసా మూడు విడతలు వాయిదా వేసినందుకా సంబరాలు?' అని ప్రశ్నించారు. రైతులు అంటే కేవలం కొన్ని రాజకీయ నేతల కుటుంబాలేనా అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు నమ్మి గెలిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆంధ్ర ప్రయోజనాలను కాపాడేలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# ఓయూ పరిధి పరీక్షలా ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జూన్24సమయజ్యోతి:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలతో పాటు ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీసీఏ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామన్నారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# మృత్యువులా దూసుకువచ్చిన లారీ-వాహనాలపై దూసుకు పోవడంతో ముగ్గురు మృతి

**అనకాపల్లి,జూన్24సమయజ్యోతి:** మృత్యువులా దూసుకువచ్చిన ఓ లారీ ముగ్గురిని పొట్టన పెట్టుకుంది. ఈ ప్రమాదంలో 16 మందికి గాయాలయ్యాయి. అనకాపల్లి జిల్లా పరవాడ జాతీయ రహదారిపై లంకెలపాలెం కూడలి వద్ద సోమవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదం స్థానికులు, వాహనదారులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. కూడలి వద్ద సిగ్నల్ పడడంతో వాహనాలు ఆగి ఉన్న సమయంలో గాజువాక నుంచి అనకాపల్లి వైపు ఓ లారీ అమితవేగంతో వచ్చి ముందు ఆగి ఉన్న మూడు కార్లు, 10 వరకు ద్విచక్రహనాలను ఢీకొడుతూ దూసుకుపోయింది. అదే సమయంలో పరవాడ వైపు వెళ్తున్న కంటెయినర్ లారీని ఢీకొని ఆగింది. ఈ ప్రమాదంలో అనకాపల్లి మండలం రేబాకకు చెందిన పచ్చికూర గాంధీ (52), అనకాపల్లిలోని రింగురోడ్డు ప్రాంతానికి చెందిన కొణతాల అచ్చయ్యనాయుడు (55), విశాఖపట్నం జిల్లా అగనంపూడికి చెందిన యర్రప్పడు (30) మృతిచెందారు. గాయపడిన ఏడుగురు అనకాపల్లి ఆసుపత్రిలో, మరో తొమ్మిదిమంది అగనంపూడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వర్షాలు కురవాలని శ్రీ శ్రీ మారెమ్మ దేవికి అంబలి బోనం నైవేద్యం సమర్పించిన ఖాన్ దొడ్డి గ్రామస్తులు

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా**

వానకాలం ప్రారంభమై నెల రోజులు గడిచిన కూడా వర్షాలు కురవకపోవడంతో రైతులు వర్షం కురవాలని మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామస్తులు మంగళవారం నల్లగట్టు శ్రీ శ్రీ మారెమ్మ దేవికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి అంబలి బోనం నైవేద్యం సమర్పించారు. అనంతరం రైతులను సల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్లు

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

ఇటీవల జరిగిన బదిలీలలో తెల్లాపూర్ గడ్డ పోతారం మున్సిపల్ కమిషనర్లుగా బదిలీపై వచ్చిన అజయ్ కుమార్ రెడ్డి వెంకట రామయ్యలు మంగళవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపాలిటీల అభివృద్ధిలో కమిషనర్లది అత్యంత కీలక పాత్ర అని అన్నారు ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ బాల్ రెడ్డి సోమిరెడ్డి మేఘా రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## యంత్రాలతో నల్ల మట్టి తరలింపు కేసు నమోదు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

జలాల్పూర్ శివారులోని మిషన్ భగీరథ, ఎస్సారెస్పీ ఫోర్షర్ వద్ద మంగళవారం ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా రెండు జెసిబిలు, ఒక ట్రాక్టర్ ద్వారా అక్రమంగా నల్ల మట్టిని తరలిస్తున్నారని పోచంపాడు డివిజన్ వన్ డ్యాం ఏఈఈ రవి ఫిర్యాదు మేరకు బాల్కొండ ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఒక ప్రకటనలో తెలిపారు.



## బిజెపి నూతన కార్యవర్గానికి సన్మానం సన్మానం చేసిన కొత్తపల్లి గ్రామ బిజెపి నాయకులు

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ మాగనూర్, నారాయణపేట జిల్లా**

మాగనూరు మండలంలోని కొత్తపల్లి గ్రామ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఉమ్మడి మండలాల నూతన అధ్యక్షుడు నల్లె నరసప్ప, ప్రధాన కార్యదర్శి కరీమని తిమ్మప్ప మరియు కార్యవర్గ సభ్యులకు శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అధ్యక్షుడు నల్ల నర్సప్ప మాట్లాడుతూ బూత్ లెవెల్ నుంచి మండల, జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపితం కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ప్రజలు ఇబ్బంది పడుతున్నారు 10 రోజుల్లో పూర్తి కావాలి- కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు పూర్తి చేయండని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంగళవారం అధికారులను కార్పోరేటర్ పుష్ప నగేష్ ఆదేశించారు అభివృద్ధి లో ఎప్పుడు ముందు ఉండే రామచంద్రాపురం డివిజన్ న్ని ప్రథమ స్థానంలో నిలుపుతున్న జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అభివృద్ధిలో భాగంగా రామచంద్రాపురం శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ లైబ్రరీ నుంచి ఈఎస్ఐ వరకు సుమారు 1.00 కోటి రూపాయలతో వేస్తున్న 11 మీటర్ల సీసీ రోడ్ పనులు నత్త నడకన నడుస్తున్నాయని మంగళవారం ఇంజనీరింగ్ ఈఈ సురేష్ డిఈ నరేందర్ ఏఈ దివ్య లతో కలిసి కార్పొరేటర్ కార్యాలయంలో సమావేశం అయ్యారు రోడ్ పనులు నత్త నడకన ఎలా జరుగుతున్నాయో చూపించి రేపటి నుంచి యుద్ధప్రాతిపదికన పనులు జరిగి 10 రోజులలో లైబ్రరీ నుండి ప్రభుత్వ దవాఖానా వరకు రోడ్డు ను పూర్తి చెయ్యాలని కార్పొరేటర్ ఆదేశించారు రోడ్లు బాగాలేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని మీరు ఇలాగే నత్తనడకన పనులు చేస్తే తగిన చర్యలు తప్పవని కార్పొరేటర్ అధికారులను హెచ్చరించారు వారితో సీఎం మల్లేష్ మాజీ ఎఎంసీ డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్ పీటర్ ఎల్వర్తి మల్లేష్ సామ్రాట్ రమేష్ హన్మంతు పవన్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు




## రైతు భరోసా ద్వారా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ పోచారం గ్రామంలో ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ నేతలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**కామారెడ్డి జిల్లా**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం కింద, కేవలం తొమ్మిది రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో ?9,000 కోట్లు జమ చేసిన సందర్భంగా, కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు పాలాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, "రైతుల సంక్షేమం కోసం తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం సీఎం నాయకత్వానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకుడు రామచంద్ర రెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పథకం వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతులకు మేలు జరుగుతోందని, ఇదే విధంగా ప్రభుత్వ పరిపాలన కొనసాగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## లక్ష్మీపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన భారత సేవాశ్రమ సంఘం

**సమయజ్యోతి న్యూస్:దేవరకద్ర**

పేద విద్యార్థుల విద్యకు తోడ్పాటుగా భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో దేవరకద్ర మండలంలోని లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భారత సేవాశ్రమ సంఘం రాష్ట్ర కార్యదర్శి స్వామి మునీశ్వరానంద జీ మరియు రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ పాల్గొని విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మరియు జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయకర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ, "భారత సేవాశ్రమ సంఘం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయమైనవి. పేదల విద్య మరియు ఆరోగ్యాన్ని లక్ష్యంగా చేసుకుని సంఘం పని చేస్తోంది, ఇది గర్వించదగ్గ విషయం" అని పేర్కొన్నారు. స్వామి మునీశ్వరానంద జీ మాట్లాడుతూ, గత 17 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే ఉద్దేశ్యంతో ఉన్నట్లు వెల్లడించారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ, భారత సేవాశ్రమ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు అమోఘమని ప్రశంసించారు. అనంతరం స్వామి మునీశ్వరానంద జీని సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ. చంద్రశేఖర్, నాగేశ్వర్ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.



# అమ్మ పేరుతో ఒక మొక్క పంపిణీ గోదావరి అంజిరెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని మంగళవారం పటాన్చెరువు నియోజకవర్గం లోని రుద్రారం గ్రామ గణేష్ గడ్డ దేవాలయంలో నిర్వహించినట్టు సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తెలియజేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన సందర్భంగా వికసిద్భారత్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆమె తెలియజేశారు జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి శిల్పారెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి హాజరు అయినట్టుగా ఆమె తెలిపారు మొక్కలు పెంచడం ద్వారా అందరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని



ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యరావు రాజశేఖర్ రెడ్డి మహిళా మోర్చా మీనా గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులు వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు కార్యకర్తలతో కలిసి ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆమె తెలియజేశారు వర్షాకాలం దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆమె తెలిపారు

## బాధితులకు రికవరీ ఫోన్ల అప్పగింత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించిన మూడు మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించినట్లుగా మంగళవారము ఎస్ హెచ్ఓ ఒక ప్రకటనలో తెలిపారు.



# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం- సీఎం రేవంత్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి ఎల్లారెడ్డి పేట మండలం బోప్పాపూర్ గ్రామంలో రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరయ్యారు.సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామ కృష్ణా రావులతో కలిసి పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 70 లక్షల పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటీసీ స్థాయి నుంచి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తనకు ప్రజలు అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, ఆదిలాబాద్ లో గోండు బిడ్డలు కొమురం భీమ్ జల్, జంగల్, జమీన్ నినాదాలతో పశువులు బాసారని అన్నారు. భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని సోనియాగాంధీ ఆశీర్వాదంతో గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. సోనియాగాంధీ ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన నేటి ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని అన్నారు. రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యతని అన్నారు. గత పెండింగ్ పెట్టిన 7 వేల 625 కోట్ల రైతు భరోసా బకాయిలను ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే చెల్లించామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల పైగా రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు రైతులను రుణాలు నుంచి విముక్తి చేశామని అన్నారు. కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యతలు నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర పై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసేవారని, నేడు ఆ దోపిడి తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని గత పాలకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పుల పాలు చేశారని అన్నారు. రైతుల పేరుతో గత పాలకులు వేల కోట్ల రూపాయల అక్రమంగా సంపాదించారని, వారి హయాంలో రాష్ట్రం దివాళా చేసిందని సీఎం విమర్శించారు. గతంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసారని, విద్యార్థులకు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నోటిఫికేషన్ వాయిదా వేయాలని నిరుద్యోగ యువత ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని , మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, దీనిపై చర్చకు ప్రతిపక్షాలు సిద్ధం కావాలని సీఎం సవాల్ విసిరారు. గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల రూపాయలను దోపిడి చేస్తే తాము ఆ డబ్బును పది మందికి ఉపయోగపడేలా వ్యవసాయం చేసే రైతుల కోసం ఖర్చు చేశామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యా పా రా ల న ం వ ం వి ా ళ్ ల తో ప్రారంభిస్తున్నామని అన్నారు. అంబానీ ఆదానీలకు పోటీగా మహిళా సంఘాలచే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు తయారు చేసామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏకరూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని, పాఠశాలలకు అవసరమైన పనులు కూరగాయలు ఇతర సామాగ్రి సరఫరా బాధితలను కూడా మహిళలకు అప్పగించినట్లు సీఎం తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో కృష్ణా, గోదావరి నదుల పై ఎటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. సీతారామ ఎత్తిపోతల పథకం, దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, బీమా, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని అన్నారు.గోదావరి, కృష్ణా నది జలాల పై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీ ను సమావేశ పరుస్తారని అన్నారు. 2016 లో గోదావరి నది బనకచర్ల ప్రాజెక్టు అంకురార్పణ పడితే నేడు తమను విమర్శించడం పద్ధతి కాదని అన్నారు. రైతు ను రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని




అన్నారు.లిలిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,లి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమాన్ని అన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర , బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను స్వాతంత్రం వచ్చిన తర్వాత తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకొర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిందని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలనూ చేపట్టిందని అన్నారు. లిలివ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని, మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని మంత్రి తెలిపారు. రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు. రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి డిమాండ్ చేశారు. గతంలో మన్మోహన్ సింగ్ హయాంలో రుణమాఫీ జరిగిందని, అనంతరం సీఎం రేవంత్ హయాంలో రుణమాఫీ జరిగిందని అన్నారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రి డిప్యూటీ సీఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డి.ఏ.ఓ అఫ్జల్ బేగం, తహసీల్దార్ , స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు రైతులు పాల్గొన్నారు.

# భారత బౌలర్ల ప్రదర్శనపైనే భారం

## రసవత్తరంగా భారత్, ఇంగ్లండ్ తొలి టెస్ట్
## ఇంగ్లండ్ ముందు 371 పరుగుల లక్ష్యం
## రెండో ఇన్నింగ్స్ లో భారత్ 364లకు ఆలౌట్
## కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ సెంచరీలు



ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న తొలి టెస్టులో నాలుగో రోజు ఆట ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లో 90/2తో నాలుగు రోజు ఆటను ప్రారంభించిన టీమ్ఇండియా 364 పరుగులకు ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో (6 పరుగులు) కలుపుకొని మొత్తం 369 పరుగులను సాధించింది. ప్రత్యర్థికి టార్గెట్‌ను నిర్దేశించింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టిన ఇంగ్లాండ్ ఆట ముగిసేసరికి 21/0 స్కోరుతో నిలిచింది. అయితే ఇంగ్లాండ్ విజయానికి ఇంకా 350 పరుగులు అవసరం. కానీ ఇంకో రోజు ఆట మిగిలి ఉండటంతో మ్యాచ్ ఫలితం తేలే అవకాశాలే ఎక్కువ. బౌలర్లు సమష్టిగా రాణించడంపైనే టీమ్ఇండియా విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. కేఎల్ రాహుల్ (137బీ 247 బంతుల్లో 18 ఫోర్లు), రిషభ్ పంత్ (118బీ 140 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సలు) సెంచరీలు బాదారు. దీంతో నాలుగో రోజు రెండో సెషన్ ముగిసేసరికి భారత్ 298/4తో నిలిచి భారీ స్కోరు చేసేలా కనిపించింది. కానీ, తొలి ఇన్నింగ్స్ మాదిరిగానే చివర్లలో వరుసగా వికెట్లు కోల్పోయింది. పలువురు ప్రేయర్లు నిరాశపరచడంతో 31 పరుగుల వ్యవధిలో ఆరు వికెట్లు చేజార్చుకుని తక్కువ స్కోరుకే ఆలౌటైంది. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 3, జోష్ టంగ్ 3, బషీర్ 2 క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ ఒక్కో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 471, ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌట్ అయ్యాయి. అంతకుముందు 90/2 ఓవర్ నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగులకే ఆలౌటైంది. కేఎల్ రాహుల్(247 బంతుల్లో 18 ఫోర్లతో 137), రిషభ్ పంత్(140 బంతుల్లో15 ఫోర్లు, 3 సిక్సలతో 118) సెంచరీలతో రాణించినా.. మిడిలార్డర్, లోయరార్డర్ వైఫల్యం కొంపముంచింది.31 పరుగుల వ్యవధిలోనే టీమిండియా చివరి 6 వికెట్లు కోల్పోయింది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/80), జోష్ టంగ్(3/72) మూడేసి వికెట్లు తీయగా.. షోయబ్ బషీర్(2/90) రెండు వికెట్లు పడగొట్టాడు. క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ చెరో వికెట్ తీసారు. నాలుగో రోజు ఆట ఆరంభంలోనే టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. బ్రైడన్ కార్స్ బౌలింగ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(8) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఓవర్‌నైట్ స్కోర్‌కు అతను రెండు పరుగులు మాత్రమే జోడించి వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో పంత్‌తో కలిసి రాహుల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతో ఈ జోడీ ఓపికగా ఆడింది. ఈ క్రమంలో రాహుల్ 87 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో భారత్ 153/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో పంత్ దూకుడుగా ఆడగా.. రాహుల్ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు.83 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదిన పంత్ అనంతరం భారీ సిక్సర్లతు బాదాడు. మరోవైపు బషీర్ బౌలింగ్‌లో క్విక్ డబుల్ తీసి రాహుల్ 202 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు సెంచరీకి చేరువైన పంత్.. మూడెంకల మార్క్ అందుకోవడానికి కాస్త సమయం తీసుకున్నాడు. షోయబ్ బషీర్ బౌలింగ్‌లో సింగిల్ తీసి సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఒంటి కన్ను సెలెబ్రేషన్స్‌తో అందర్నీ ఆశ్చర్య పరిచాడు. అనంతరం జోరూట్ వేసిన మరుసటి ఓవర్‌లో 4, 6, 4 బాదాడు. బషీర్ బౌలింగ్‌లో పంత్ (118) భారీ షాట్ ఆడబోయి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 195 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి కరుణ్ నాయర్ రాగా.. రాహుల్ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. దాంతో ఇంగ్లండ్ 298/4 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్ ఆరంభంలోనూ రాహుల్, కరుణ్ నాయర్ సాధికారికంగా బ్యాటింగ్ చేశారు. 46 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని బ్రైడన్ కార్స్ విడదీసాడు. స్టన్నింగ్ డెలివరీతో రాహుల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో భారత వికెట్ల పతనం మొదలైంది. ఆ వెంటనే కరుణ్ నాయర్.. క్రిస్ వోక్స్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. జోష్ టంగ్ బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్ చెత్త షాట్‌తో వికెట్ పారేసుకోగా.. సిరాజ్, బుమ్రా వరుసగా ఔటయ్యారు. జడేజా ఒంటరి పోరాటం చేసే ప్రయత్నం చేయగా.. మరో ఎండ్‌లో అతనికి సహకారం లభించలేదు. ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసిన షోయబ్ బషీర్ భారత ఇన్నింగ్స్‌కు తెరదించాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లండ్ 465 పరుగులు చేయడంతో భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. బుమ్రాపైనే భారత విజయవకాశాలు ఆధారపడి ఉన్నాయి.



## రింకూ సింగ్ వివాహం వాయిదా!

భారత క్రికెటర్ రింకు సింగ్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్‌ల పెళ్లి వాయిదా పడింది. మొదట వీరిద్దరూ నవంబర్‌లో పెళ్లి చేసుకోవాలని భావించారు. ఇటీవల ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. ఒక మీడియా నివేదిక ప్రకారం, నవంబర్ నెలలో రింకు సింగ్ బిజీ షెడ్యూల్ కారణంగా పెళ్లి తేదీని మార్చుతున్నారు. ఈ నెలలో లక్నోలో రింకు, ప్రియాల నిశ్చితార్థం జరిగింది, ఇక్కడ వారి రిసెప్షన్‌లో చాలా మంది ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో %ఖా% మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, రాజ్యసభ ఎంపీగా ఉన్న జయా బచ్చన్ కూడా ఉన్నారు. ఇప్పుడు అమర్ ఉజాలాలో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, నవంబర్‌లో రింకు సింగ్ బిజీ షెడ్యూల్ కారణంగా పెళ్లిని వాయిదా వేశారు. అమర్ ఉజాలా ప్రకారం, రింకు సింగ్– ప్రియా సరోజ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పుడు పెళ్లి ఫిబ్రవరి 2026లో జరుగుతుందని, పెళ్లి కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. మొదట అనుకున్న ప్రకారం నవంబర్ 19న వివాహ వేడుకల కోసం వారణాసిలోని తాజ్ హోటల్‌ను కుటుంబం బుక్ చేసిందని పేర్కొంది. అయితే, రింకు నవంబర్ నెలలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. కనుక రెండు కుటుంబాలు పెళ్లి తేదీని మార్చవలసి వచ్చింది. తాజ్ హోటల్‌ను ఇప్పుడు ఫిబ్రవరి కోసం మళ్లీ బుక్ చేశారని, అయితే తేదీ ఇంకా వెల్లడి కాలేదని కూడా తెలిసింది. జూన్ 8న రింకు సింగ్, ప్రియా సింగ్‌ల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. నిశ్చితార్థం తర్వాత, రింకు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ షేర్ చేస్తూ, తాను చాలా కాలంగా ఈ క్షణం కోసం ఎదురు చూస్తున్నానని చెప్పాడు. రింకు కొంతకాలం క్రితం %ఖూ% 2025లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మరోవైపు, ప్రియా సరోజ్ ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ సీటు నుండి మచిలీషహర్ నుండి ఎంపీగా ఉన్నారు. ప్రియా తండ్రి తుఫానీ సరోజ్ కూడా సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులలో ఒకరు.

## సెంచరీతో చెలరేగిన తిలక్ వర్మ

టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ సెంచరీతో చెలరేగాడు. హాంప్‌షైర్ తరఫున కౌంటీ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన తిలక్ వర్మ.. ఎస్సెక్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే శతకాన్ని అందుకున్నాడు. 239 బంతుల్లో మూడెంకల స్కోర్ అందుకొని కెరీర్‌లో ఆరో ఫస్ట్ క్లాస్ సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. సెంచరీ పూర్తయిన వెంటనే సిమన్ హార్మర్ బౌలింగ్‌లో సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ డీన్ ఎల్గర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ దూకుడుగా కాకుండా అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్ చేశాడు. చాలా ఓపికగా ఆడాడు. క్రీజులోకి వచ్చి రావడంతోనే హ్యాట్రిక్ బాల్ ఫేజ్ చేసిన తిలక్ వర్మ.. కండిషన్స్ గౌరవిస్తూ ఆచితూచి ఆడాడు. మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించిన తిలక్ వర్మ.. నాలుగో వికెట్‌కు 68, ఐదో వికెట్‌కు 133 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. తిలక్ సూపర్ బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో హాంప్‌షైర్ భారీ స్కోర్ స్కోర్ దిశగా సాగుతోంది. ఇప్పటికే 393 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్సెక్స్ 296 పరుగులు చేసింది. భారత్ తరఫున ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడిన తిలక్ వర్మ.. టెస్ట్ ఫార్మాట్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు.భారత్ తరఫున 4 వన్డేలతో పాటు 25 టీ20లు ఆడిన తిలక్.. ఇప్పటి వరకు 18 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. టెస్ట్ క్రికెట్ తన ఫేవరేట్ ఫార్మాట్ అని తిలక్ వర్మ తెలిపాడు. సెంచరీ అనంతరం హాంప్‌షైర్ క్రికెట్ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడాడు. టెస్ట్ క్రికెట్‌లో అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపాడు. 'టీ20ల్లో మూడో ర్యాంక్ సాధించడంతో అందరూ నేను టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ అనుకుంటున్నారు. కానీ నేను మంచి టెస్ట్ బ్యాటర్‌ని. ఈ విషయాన్ని చాలా రోజులుగా చెబుతున్నా. శరీరానికి దగ్గరగా ఆడటం నాకు చాలా ఇష్టం. ఇలా ఆడటం సవాల్‌గా ఉంటుంది.'అని తిలక్ వర్మ తెలిపాడు. హాంప్‌షైర్ తరఫున అతను నాలుగు మ్యాచ్‌లు ఆడనున్నాడు.



# టీమిండియా అరుదైన ఘనత



ఇంగ్లాండ్?లో లీడ్స్ వేదికగా జరుగుతున్న టెస్టు మ్యాచ్?లో భారత జట్టు కొత్త రికార్డులను సృష్టిస్తోంది. సోమవారం నాలుగో రోజు ఆటలో టీమిండియా అరుదైన ఘనతను సాధించింది. 93 ఏళ్ల భారత టెస్టు చరిత్రలో గిల్ నాయకత్వంలోని జట్టు కొత్త మైలు రాయిని అధిగమించింది. భారత జట్టు 1932లో టెస్టు క్రికెట్ ఆడటం ప్రారంభించింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 93 సంవత్సరాలు గడిచాయి. ఈ కాలంలో టీమిండియా మొత్తం 591 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. కానీ, ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఒకే మ్యాచ్‌లో ఐదుగురు భారత బ్యాటర్లు శతకాలు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఇప్పుడు, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఆ చరిత్ర తిరగరాశారు. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌పై జరుగుతున్న తొలి టెస్టులో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో ఆ ఘనతను సాధించారు. తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ (101), శుభ్‌మన్ గిల్ (147), రిషభ్ పంత్ (134) సెంచరీలు చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ (137), పంత్ మళ్లీ 118 పరుగులు బాదేశారు. ఇలా ఒకే టెస్టు మ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్లు శతకాలు చేయడం భారత క్రికెట్ చరిత్రలో తొలిసారి. కాగా, లీడ్స్?లో జరుగుతున్న టెస్ట్ గిల్?కు కెప్టెన్?గా తొలి మ్యాచ్. ఈ మ్యాచ్ గిల్‌కి కెప్టెన్‌గా కలిసి వచ్చి తొలి ఇన్నింగ్స్‌లోనే శతకం కొట్టాడు. అంతేకాకుండా ఐదుగురు సెంచరీలు కొట్టడం ద్వారా తన నాయకత్వంలో జట్టు చరిత్రను సృష్టించింది.మరోవైపు రిషభ్ పంత్ కూడా ఈ మ్యాచ్‌లో మరో అరుదైన రికార్డు సాధించాడు. టెస్టు మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకం బాదిన రెండో వికెట్ కీపర్?గా గుర్తింపు పొందాడు. అంతేకాకుండా, విదేశాల్లో ఈ ఘనత సాధించిన తొలి వికెట్ కీపర్ కూడా పంతే కావడం విశేషం. లీడ్స్‌లో భారత జట్టు ఇంగ్లాండ్‌కు 371 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ వికెట్ కోల్పోకుండా 21 పరుగులు దక్కించుకుంది. ఈ మ్యాచ్ గెలవాలంటే ఇంగ్లాండ్ 350 పరుగులు చేయాల్సి ఉంది. అయితే ఇంగ్లీష్ టీమ్ ఈ లక్ష్యాన్ని చేరుకోవడం అంత సులువు కాదని గత గణాంకాలు చెబుతున్నాయి. గత 77 ఏళ్లలో లీడ్స్?లో 371 పరుగుల లక్ష్యాన్ని ఛేధించిన టీమ్ ఏదీ లేదు. ఒకవేళ ఇంగ్లాండ్ జట్టు గెలిస్తే మాత్రం 77 ఏళ్ల చరిత్రను తిరిగి రాసినట్లే అవుతుంది.

## అరంగేట్రంలోనే సెంచరీ బాదిన తిలక్ వర్మ

టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ సెంచరీతో చెలరేగాడు. హాంప్‌షైర్ తరఫున కౌంటీ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన తిలక్ వర్మ.. ఎస్సెక్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే శతకాన్ని అందుకున్నాడు. 239 బంతుల్లో మూడెంకల స్కోర్ అందుకొని కెరీర్‌లో ఆరో ఫస్ట్ క్లాస్ సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. సెంచరీ పూర్తయిన వెంటనే సిమన్ హార్మర్ బౌలింగ్‌లో సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ డీన్ ఎల్గర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ దూకుడుగా కాకుండా అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్ చేశాడు. చాలా ఓపికగా ఆడాడు. క్రీజులోకి వచ్చి రావడంతోనే హ్యాట్రిక్ బాల్ ఫేజ్ చేసిన తిలక్ వర్మ.. కండిషన్స్ గౌరవిస్తూ ఆచితూచి ఆడాడు. మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించిన తిలక్ వర్మ.. నాలుగో వికెట్‌కు 68, ఐదో వికెట్‌కు 133 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. తిలక్ సూపర్ బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో హాంప్‌షైర్ భారీ స్కోర్ స్కోర్ దిశగా సాగుతోంది. ఇప్పటికే 393 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్సెక్స్ 296 పరుగులు చేసింది. భారత్ తరఫున ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడిన తిలక్ వర్మ.. టెస్ట్ ఫార్మాట్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు.భారత్ తరఫున 4 వన్డేలతో పాటు 25 టీ20లు ఆడిన తిలక్.. ఇప్పటి వరకు 18 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. టెస్ట్ క్రికెట్ తన ఫేవరేట్ ఫార్మాట్ అని తిలక్ వర్మ తెలిపాడు. సెంచరీ అనంతరం హాంప్‌షైర్ క్రికెట్ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడాడు. టెస్ట్ క్రికెట్‌లో అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపాడు. 'టీ20ల్లో మూడో ర్యాంక్ సాధించడంతో అందరూ నేను టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ అనుకుంటున్నారు. కానీ నేను మంచి టెస్ట్ బ్యాటర్‌ని. ఈ విషయాన్ని చాలా రోజులుగా చెబుతున్నా. శరీరానికి దగ్గరగా ఆడటం నాకు చాలా ఇష్టం. ఇలా ఆడటం సవాల్‌గా ఉంటుంది.'అని తిలక్ వర్మ తెలిపాడు. హాంప్‌షైర్ తరఫున అతను నాలుగు మ్యాచ్‌లు ఆడనున్నాడు.



## షమి, కృష్ణతో విధ్వంసమే.. శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు

ఐదో రోజు ఆటలో బుమ్రా బౌలింగ్‌లో బెన్ డకెట్ ఇచ్చిన క్యాచ్‌ను రిషభ్ పంత్ నేలపాలు చేశాడు. జాక్ క్రాలీ ఇచ్చిన కష్టతరమైన రిటర్న్ క్యాచ్‌ను బుమ్రా అందుకోలేకపోయాడు. అయితే ఐదో రోజు ఆట ఆరంభంలో తమ బౌలింగ్ స్పెల్‌ను ఉద్దేశించి శుభ్‌మన్ గిల్ అన్న మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. ఈ మాటలు నెట్టింట వైరల్‌గా మారాయి.' ఓవైపు మహమ్మద్.. మరోవైపు కృష్ణ.. ఇద్దరు కలిసి విధ్వంసం సృష్టిస్తారు'అని గిల్ హిందీలో అన్నాడు. ఆ సమయంలో ప్రసిధ్ కృష్ణ, సిరాజ్‌లు బౌలింగ్ చేస్తున్నారు. వారి స్పెల్‌ను ఉద్దేశించి గిల్ ఈ వ్యాఖ్యలు చేశాడు. కానీ గిల్ అన్నట్లుగా ఈ ఇద్దరూ ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు.రెండో ఇన్నింగ్స్‌లోనైనా భారత బౌలర్లు చెలరేగాలి. లేదంటే ఇంగ్లండ్ సునాయసంగా లక్ష్యాన్ని చేధిస్తోంది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో బ్యాటర్లు స్వేచ్ఛగా ఆడుతున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లండ్ 465 పరుగులు చేయడంతో భారత్‌కు 6 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 364 పరుగులు చేయడంతో ఇంగ్లండ్ ముందు 371 పరుగుల లక్ష్యం నమోదైంది.

# హిందీలో మజ్దూర్‌గా వస్తున్న రజనీకాంత్




తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగష్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి తాజాగా హిందీలో టైటిల్‌ను మార్చారు మేకర్స్. హిందీలో ఈ సినిమాను 'మజ్దూర్' అనే పేరుతో తీసుకురాబోతున్నట్లు సమాచారం. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు అని అర్థం. అయితే కూలీ అనే టైటిల్ బాగానే ఉన్నప్పటికి పేరు మార్చడంపై చాలా మంది నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గతంలో వచ్చిన అమితాబ్ బచ్చన్ కూలీ (1983), గోవిందా కూలీ నెం. 1 (1995), వరుణ్ ధావన్ కూలీ నెం. 1 (2020) వంటి చిత్రాల కాపీరైట్ సమస్యల వల్లే ఈ పేరు మార్పు జరిగిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి.

# నవీన్ చంద్ర షో టైమ్ ట్రైలర్ విడుదల





టాలీవుడ్ యువ నటుడు నవీన్ చంద్ర, పోలిమేర ఫేం కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'షో టైమ్'. ఈ సినిమాకు మదన్ దక్షిణామూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. నరేష్, రాజా రవీంద్ర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అనుకోకుండా మర్డర్ చేసిన నవీన్ చంద్ర కామాక్షి దంపతులు.. ఆ సమస్య నుంచి ఎలా బయటపడ్డారు అనే కథతో ఈ సినిమా రాబోతుంది.

# విజయ్ లవ్‌లో త్రిష ... అంటూ పుకార్లు

ఓ స్టార్ హీరోతో హీరోయిన్ త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. సదరు హీరోతో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో





త్రిష పంచుకుంటూ బర్త్‌డే విషెస్ తెలియజేయడం, అదే ఫొటోను ఆమె తల్లి షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీ జోడించడం అందుకు కారణం. ఆ రూమర్స్‌పై త్రిష పరోక్షంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రేమపై పోస్టు పెట్టారు. పూర్తిగా ప్రేమలో మునిగిపోతే, అది కొందరిని తికమక చేస్తుందని పేర్కొన్నారు. తాజాగా కోలీవుడ్ హీరోయిన్ త్రిష చేసిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో రచ్చకు కారణమైంది. జూన్ 22న విజయ్ బర్త్ డే సందర్భంగా హ్యాపీ బర్త్ డే బెస్టెస్ట్ అని హగ్ సింబల్ జత చేసి విజయ్ తో పక్క పక్కనే కూర్చున్న పిక్ షేర్ చేసింది త్రిష. అంతేనా ఈ ఫోటోకు త్రిష తల్లి సైతం లవ్ సింబల్స్ జోడించి ఇన్ స్టా స్టోరీ పెట్టింది. దాంతో త్రిష, విజయ్ మధ్య లవ్ అఫైర్ ఉందని నెటిజన్స్ వీరిని లవర్స్ గా కన్ఫామ్ చేసారు. ఈ ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారని చాలా కాలం వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఈ ఇద్దరు ఎప్పుడు వాటిని ఖండించలేదు. విజయ్ అండ్ త్రిష లవ్ బర్డ్స్ అంటూ ఇప్పటి నుండే కాదు.. ఎప్పటి నుండో గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇద్దరూ కలిసి జర్నీ చేయడం, కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని కన్ఫర్మ్ చేస్తున్నారు నెటిజన్లు. రీసెంట్లీ గుడ్ పీపుల్, గుడ్ టైమ్స్ అంటూ ఓ పోస్ట్ పెట్టింది త్రిష. బర్త్ డే రోజు విజయ్ కుక్క పిల్లని ఎత్తుకున్న ఫోటో షేర్ చేసింది. కుక్క పిల్లను ఈ ఏడాదే ఫిబ్రవరిలో త్రిష దత్తత తీసుకుంది. అంటే ఆ ఫోటో రీసెంట్ గా తీసుకుంది. ఇద్దరు కలిసి త్రిష ఇంట్లో పార్టీ చేసుకున్నారన్న టాక్ నడుస్తోంది. త్రిష, విజయ్ 2004లో గిల్లీ సినిమాలో తొలిసారి జతకట్టారు. 2006లో ఆదితో పాటు రీసెంట్లీ లియోలోను కలిసి నటించారు. తన 25 సంవత్సరాల కెరీర్లో ఇప్పటి వరకు స్పెషల్ సాంగ్ చేయని త్రిష గోట్‌లో విజయ్ కోసం నర్తించింది. దీంతో ఈ ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ అనే చర్చకు బలం చేకూరింది.



# అనుపమ మూవీకి సెన్సార్ కష్టాలు

మలయాళ నటులు అనుపమ పరమేశ్వరన్, కేంద్రమంత్రి సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను కాస్మోస్ ఎంటర్‌టైనమెంట్స్ నిర్మిస్తుండగా.. శృతి రామచంద్రన్, మాధవ్ సురేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జూన్ 27 ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ అభ్యంతరం వలన సినిమా వాయిదా పడినట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో బాధితురాలి పాత్రకు జానకి అని దైవ సంబంధమైన పేరుని పెట్టడంపై ముంబై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చిత్రంలో జానకి అనే పేరుతో ఓ మహిళ అత్యాచార బాధితురాలిగా న్యాయపోరాటం చేస్తుందని, అయితే 'జానకి' అనేది సీతాదేవికి మరో పేరు కావడంతో, అలాంటి పేరును అత్యాచార బాధితురాలికి పెట్టకూడదని సెన్సార్ బోర్డు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో స్పందిస్తూ, జూన్ 27న విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడిందని ధృవీకరించారు. ఈ నిర్ణయంపై మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ కేరళ జనరల్ సెక్రటరీ బి. ఉన్నికృష్ణన్ సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని విమర్శించారు. దేవుళ్ల పేర్లు కలిగిన పాత్రలకు ఇటువంటి నిబంధనలు పెట్టడం విడ్డూరంగా ఉందని, ఇది కళాత్మక స్వేచ్ఛను అడ్డుకుంటుందని ఆయన అన్నారు. ఇలాంటి నిబంధనలు ఉంటే, హిందూ మతానికి చెందిన పాత్రలకు పేర్లు ఎంపిక చేసుకోవడం చాలా కష్టమవుతుందని ఆయన ప్రశ్నించారు. తిరువనంతపురంలోని ప్రాంతీయ సెన్సార్ కార్యాలయం ఈ చిత్రానికి ఐ/ం సర్టిఫికేట్ జారీ చేసినప్పటికీ, ముంబైలోని ప్రధాన కార్యాలయం ఈ టైటిల్‌ను మార్చాలని డిమాండ్ చేయడంతో ఈ సమస్య తలెత్తింది. పేరు మార్చాల్సి వస్తే, సినిమాలోని అనేక సంభాషణలను కూడా మార్చాల్సి వస్తుందని మేకర్స్ ఆందోళన చెందుతున్నారు.

# ధనుష్ ..మీరెంత మంచి వారో ప్రశంసలతో పోస్ట్ చేసిన రష్మిక



కోలీవుడ్ స్టార్ ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలో, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందించిన తాజా చిత్రం 'కుబేర' సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న కుబేర.. మంచి వసూళ్లతో సత్తా చాటుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అదిరిపోయే కలెక్షన్లు రాబడుతోంది. ఈ మూవీ ద్వారా నాగ్ లో కొత్తకోణం కనిపించింది. ఇక ధనుష్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు అయితే ఫిదా అయ్యారు. ఇందులో సమీరా పాత్రలో నటించిన రష్మిక కూడా ప్రేక్షకులను మెప్పించింది. అయితే తాజాగా తన కోస్టార్ ధనుష్ గురించి ఒక ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకుంది రష్మిక. 'మీతో అంత పెద్ద సినిమా చేసినప్పటికీ మనిద్దరిది ఒక్క సెల్ఫీ మాత్రమే ఉంది. మీరు అద్భుతమైన వ్యక్తి, మనం మట్లాడుకున్న ప్రతిసారీ వేర్వేరు నగరాల్లో ఉన్నాం. ఇద్దరం వేర్వేరు పనులు చేసుకుంటూ మాట్లాడుకునేవాళ్లం. విశ్రాంతి ఎంత ముఖ్యమో చర్చించేవాళ్లం. కానీ, విశ్రాంతి మాత్రం తీసుకోలేదు. కుబేర నటనపరంగానే కాదు.. నిజ జీవితంలోనూ మీరు చేసే పనులు ఎంతోమందికి ఆదర్శం. చుట్టూ ఉన్న వారితో ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారు. ముఖ్యంగా మీరు సెట్‌ల్లో నాకోసం తెచ్చిన లడ్డులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. నాకు తమిళ డైలాగుల్లో మీరు చేసిన సహాయం.. నేను ఏదైనా డైలాగ్ చెప్పినప్పుడు మీరు ప్రశంసించిన తీరు. ఇవన్నీ చిన్న చిన్న విషయాలు కావచ్చు. కానీ, జీవితమంతా గుర్తుంటాయి' అంటూ ధనుష్ దిగిన సెల్ఫీ ని షేర్ చేశారు రష్మిక. తాజాగా రష్మిక మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685